

## దేశానికి బీజేపీ ప్రమాదం

2లో

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 24 | మార్చి | 2023 | పేజీలు : 13



# రైతులకు సీఎం భరోసా

**వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించిన కేసీఆర్**
**ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ఇస్తామని ప్రకటన**
**కౌలు రైతులకూ పరిహారం**
**కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు**
**తుమ్మలను వెంట తీసుకెళ్లిన సీఎం**

**ఖమ్మం, మార్చి 23(మనం బ్యూరో) :** ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా దెబ్బతిన్న పంటలను ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం బోనకల్ మండలంలో పరిశీలించారు. రావినూతల, గార్లపాడు గ్రామాల్లో పరిశీలించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో పర్యటించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేలు ప్రకటిస్తామని సిఎం ప్రకటించారు. సాయంత్రం కల్లా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎన్నడూ లేనిది సిఎం పర్యటనలో వామపక్ష నేతలు కనిపించారు. సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు కేసీఆర్ పర్యటనలో ఉన్నారు. పలు సమస్యలపై వినతిపత్రం అందచేశారు. అలాగే కేసీఆర్ పాల్గొన్న మీడియా సమావేశంలోనూ వీరిద్దరూ కనిపించడం గమనార్హం. వామపక్షాల సూచన మేరకు కౌలు రైతులకూ నష్టపరిహారం అందచేస్తామని కేసీఆర్ ప్రకటించడం కొసమెరుపు. పర్యటన అనంతరం వెళ్తూ వెళ్తూ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తోడ్కొని 2లో...





## రైతులు అధైర్య పడొద్దు

**– అన్ని విధాలా ఆదుకుంటాం**

**– రెడ్డికుంట తండాలో పర్యటించిన కెసిఆర్**

**పెద్దవంగర, మార్చి 23 (మనం న్యూస్) :** ఇటీవల కురిసిన అకాల వడగళ్ల వానకు మండలంలోని అన్ని రకాల పంటలు ధ్వంసమైనందున పంచాయతీ రాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు, మండలంలోని పోచారం గ్రామం శివారు వద్ద రెడ్డికుంట తండా పరిసర ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా నష్టపోయిన రైతులతో ముచ్చటిస్తూ 2లో...

# అర్హులకు ఇంటి పట్టాలు

**– సిఎం చొరవతో ప్రత్యేక జీవో నంబర్ 28 విడుదల**
**– 100 గజాల లోపు నిర్మాణాలకు ఉచితం**
**– ఆపైన నామమాత్రం రుసుము**
**– జూన్ 2, 2014 నుండి జూన్ 2 2020 వ తేదీ మధ్యలో ఇళ్లు నిర్మించుకున్న వారికి కూడా క్రమబద్ధీకరణ పట్టాలు**
**– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్**

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిపట్టాలు జారీ చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు . గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిఓ



28 పై సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూములకు ఇళ్ల స్థలాల పట్టాలు జారీ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 , 2022 వ సంత్సరాలలో రెండు దశలుగా జిఓ 76 ప్రకారం సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూముల్లో నివాసాలు , వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు . జూన్ 2 , 2014 సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకుని అంతకుముందు ఇళ్లు , వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేశామని చెప్పారు . వివిధ కారణాల వల్ల వాటిలో కొన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురికాగా, వారికి కూడా ఇంటి పట్టాలు జారీ చేయాలని 2లో...

# నేటి నుండి రంజాన్ మాసం

**కనిపించిన నెలవంక**
**ఉపవాస దీక్షలు అచరించనున్న ముస్లింలు**
**శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ**





**ఖమ్మం, మార్చి 23(మనం బ్యూరో) :** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం శుక్రవారం నుండి ప్రారంభం కానుంది. నెలవంక కనిపించడంతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలను ప్రారంభించనున్నారు. ముస్లిం సోదరులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ప్రత్యేకమైన 'గంగ జమునా తెహజీబ్' మరింతగా పరిఢవిల్లాలన్నారు. దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. శుక్రవారం నుంచి నెల రోజుల పాటు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో కఠోర దీక్షతో ఉపవాసాలు ఉంటారని, తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇఫ్తార్తో ఉపవాస దీక్ష ముగుస్తుందన్నారు. ఉపవాసం ఆచరిస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ప్రభుత్వం సాయంత్రం నవమాజ్ అచరించుకోవడానికి వెసులుబాటు కల్పించిందని గుర్తు చేశారు. పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షలో ఉంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరని మంత్రి పువ్వాడ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తున్నారన్నారు. రంజాన్ పండుగను ప్రభుత్వ ఆధ్వర్యంలో 2లో...

# దేశానికి బీజేపీ ప్రమాదం

**– సమాజానికి కమ్యూనిస్టులు అవసరం : మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**
**– మోడీకి క్షణం పరిపాలించే అర్హత లేదు : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**
**– ఖమ్మంలో జనచైతన్య యాత్ర సభ సక్సెస్**



**ఖమ్మంగాంధీచౌక్, మార్చి 23(మనం న్యూస్)** : దేశానికి బీజేపీ రూపంలో తీవ్ర ప్రమాదం పొంచి ఉందనీ, శత్రువును ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్కుమార్ అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా కష్టజీవులకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. పంటలు దెబ్బతిన్న క్రమంలో నష్టాన్ని అంచనా వేయడానికి ఖమ్మం జిల్లాకు వచ్చిన సీఎం కేసీఆర్కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం... సాగుదారులలో ఎక్కువగా కౌలు రైతులే ఉన్నారనీ, వారికి పంట నష్ట పరిహారం అందేలా చూడాలని సూచన చేశారన్నారు. వెంటనే కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందేలా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు. కార్పొరేట్ల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలపై దాడి తీవ్రతరం చేస్తున్న తరుణంలో సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఉందని నొక్కి చెప్పారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తలపెట్టిన జనచైతన్య యాత్ర గురువారం ఖమ్మం నగరానికి చేరింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. నిరంతరం ప్రజల్ని చైతన్యపరుస్తూ కష్టజీవుల పక్షాన కమ్యూనిస్టులు నిలుస్తున్నారన్నారు. కార్మికుల, కర్షకుల కష్టాలు దగ్గరగా చూస్తూ వారికి న్యాయం చేయాలని కొట్లాడుతున్న తీరు ఎప్పటికీ ఆదర్శనీయమేనన్నారు. వారు న్యాయం ఉంటారనేది సహజ సూత్రమన్నారు. ఖమ్మం జిల్లాకు పూర్వ వైభవం రావాలనీ, వామపక్ష పార్టీల నేతలు చట్టసభలకు మళ్లీ రావాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో వామపక్షాలకు సీఎం కేసీఆర్ ఏ సీట్లు ఇచ్చినా తాము దగ్గరుండి గెలిపించుకుంటామన్నారు. ఖమ్మం జిల్లాను వామపక్షాలు–బీఆర్ఎస్ కంచుకోటగా మార్చాలన్నారు. తానూ కష్టజీవులకు అండగా ఉండే కుటుంబం నుంచే వచ్చాననీ, పేదలకు అండగా ఉంటానని హామీనిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. మోడీకి దేశాన్ని క్షణం కూడా పరిపాలించే అర్హత లేదన్నారు. మోడీ సర్కారు రాజ్యాంగంపై దాడిని తీవ్రతరం చేసిందనీ, లౌకిక ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్నదని చెప్పారు. మునుగోడులో బీజేపీ ఓటమి కమ్యూనిస్టుల వల్లనే సాధ్యమైందనీ, భవిష్యత్తులోనూ ఆ పార్టీని అడ్డుకుంటామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ..మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని దేశం నుంచి పారదోలటమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య యాత్ర బృంద నాయకుడు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్, కోట రమేశ్, యర్రా శ్రీకాంత్, సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గన్నారు.

## ప్రజా వ్యతిరేక, మతోన్మాద శక్తులను తరిమికొట్టండి ..

**– సిపిఎం జన చైతన్య యాత్రలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్**



**వైరా, మార్చి 23 (మనం న్యూస్)** : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రకు వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సంఘీభావం తెలిపారు వైరా పట్టణంలోని మధిర రింగ్ రోడ్డు సెంటర్లో ఏర్పాటుచేసిన సభకు హాజరై తమ్మినేని వీరభద్రం ని ప్రత్యేక శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద కార్యక్రమాలు చేపడుతుదన్నారు రాబోయే రోజులలో ఆలాంటి ప్రభుత్వాలను ప్రజలు చైతన్యవంతంగా, సమర్థవంతంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం ,మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ,పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున రావు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్ కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, సీనియర్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ , జిల్లా నాయకులు మచ్చా బుజ్జి,పట్టణ నాయకులు కర్నాటి హనుమంతరావు ,ఎదునూరి శ్రీనివాసరావు ,రామాలయ ఆలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబుమున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బేబా సాహెబ్, అప్పం సురేష్,చాపల సురేష్, హనుమంతురావు ,నందిగామ మనోహర్, వల్లెపు రాము దాసరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు కృతజ్ఞతలు.. : వైరా ఎమ్మెల్యే రాములు నాయక్



**వైరా, మార్చి 23(మనం న్యూస్)** : అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన రైతన్న కు ఆర్థిక చేయూత కల్పించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రెండు లక్షల ఇరవై రెండు వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు పంట నష్టం ఇవ్వాలనే కెసిఆర్ నిర్ణయం పట్ల అదేవిధంగా కౌలు రైతులను కూడా ఆదుకుంటామని ఇచ్చిన హామీ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు వైరా నియోజకవర్గం రైతుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులకు ఇంటి పట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

2014 తరువాత ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు జారీ చేయుటకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ నెల 17 వ తేదీన ప్రత్యేకంగా ప్రభుత్వం జిఓ నెం . 28 విడుదల చేసినట్లు చెప్పారు . ఈ జిఓ ప్రకారం జూన్ 2 , 2014 నుండి జూన్ 2 , 2020 వ తేదీ మధ్యలో ఇళ్లు నిర్మించుకున్న వారికి కూడా క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు . ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఆన్లైన్ ద్వారా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు . ఏప్రిల్ 1 వ తేదీ నుండి జూన్ 30 వ తేదీ వరకు దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉందని, ఈ మూడు నెలల తదుపరి దరఖాస్తు చేయడానికి అవకాశం లేదని చెప్పారు . క్రమబద్ధీకరణకు ఇదే చివరి అవకాశమని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు, విచారణ , క్రమబద్ధీకరణ పట్టాలు జారీ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని , ప్రజలు దళారులను ఆశ్రయించొద్దని , ఏదేని సలహాలు , సందేహాలుంటే తహసిల్దారును , ఆర్డీఓను సంప్రదించాలని చెప్పారు .

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . జిఓ నెం 76 ప్రకారం రెండు దశల్లో కొత్తగూడెంలో 8585 మంది , ఇల్లందులో 4666 , చుంచుపల్లిలో 3 , లక్ష్మీదేవిపల్లిలో 2 , దమ్మపేటలో ఒక దరఖాస్తు మొత్తం 13257 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు . విచారణ నిర్వహించిన అనంతరం కొత్తగూడెంలో 5336 , ఇల్లందులో 2507 , మొత్తం 7843 మంది అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు . కొత్తగూడెంలో 3249 , ఇల్లందు 2159, చుంచుపల్లిలో 3 , లక్ష్మీదేవిపల్లిలో 2 , దమ్మపేటలో ఒక దరఖాస్తు మొత్తం 5414 తిరస్కరించినట్లు చెప్పారు . 6335 మంది లబ్ధిదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేశామని , వారటిలో 6187 మంది ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 6 కోట్ల 53 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమచేసినట్లు చెప్పారు . 876 దరఖాస్తులు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయని, 1047 పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని రానున్న 10 రోజుల్లో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు . ప్రభుత్వం జారీ చేసిన నూతన జిఓ ప్రకారం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు . జూన్ 2 , 2014 తదుపరి జూన్ 2 , 2020 లోపు ఇళ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు మూడు నెలల పాటు అవకాశం కల్పించినట్లు చెప్పారు . విచారణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు . ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరణకు కొత్తగూడెం , ఇల్లందు తహసిల్దార్ కార్యాలయాలతో పాటు ఆర్డీఓ , కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . అలాగే ప్రజలు మెసేజ్ ( సందేశాలు ) ద్వారా పిర్యాదు చేయుటకు ప్రత్యేకంగా వాట్సప్ నెంబరు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు . వచ్చిన పిర్యాదు ఆధారంగా విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదులు చేసిన వ్యక్తుల సమాచారం గోప్యత పాటిస్తామని , ఎద్దైనా సమస్య ఉంటే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చునని ఆయన చెప్పారు . ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు ప్రభుత్వం జిఓ 58 , 59 ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు . దీనికి కూడా జూన్ 2 , 2014 నుండి జూన్ 2 , 2020 మధ్య ఇళ్లు నిర్మించుకున్న వారు అర్హులని చెప్పారు. 100 గజాలలోపు ఉంటే జిఓ 58 ప్రకారం ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారని , 100 గజాల కంటే ఎక్కువ ఉంటే నామమాత్రపు రుసుములో క్రమబద్ధీకరణ చేయనున్నట్లు ఆయన వివరించారు . గతంలో జిఓ 76 ప్రకారం దరఖాస్తు చేసుకున్నవారిలో తిరస్కరణకు గురైన వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు . ఇంటిస్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసిన యజమాని మరణిస్తే చట్టబద్ధంగా వారసులకు రిజిస్ట్రేషన్ చేయుటకు ప్రత్యేక అనుమతి ఇచ్చినట్లు చెప్పారు . ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , డిఆర్డీ అశోకచక్రవర్తి , ఆరీఓ స్వర్ణలత , కొత్తగూడెం మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్ , తహసిల్దార్లు శర్మ , క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వరి, మిర్చి, మామిడి, మొక్కజొన్న పంటలు పూర్తిగా నష్టపోయాయని రైతులు తమ గోడును ముఖ్యమంత్రికి వివరించారు, పంటనష్ట తీవ్రత ఎక్కువగా ఉందని అకాలంగా కురిసిన వడగళ్ల వానకు ప్రతి ఒక్క పంట నాశనం అయింది కాబట్టి మీరే మా రైతుల పక్షపాతిగా నిలబడి పంట నష్టపరిహారం ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని కోరుకున్నారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ఒక రైతు బిడ్డనే అని, వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి మరియు దయాకర్ రావు కూడా వ్యవసాయ రైతులే అని, మాకు వ్యవసాయదారుల కష్టాలు తెలుసు కాబట్టే వ్యవసాయాన్ని కిందికి పడనీయొద్దువెనకకు పోనీయొద్దు అని, హైదరాబాదులో కూర్చొని 10వేలు ప్రకటించగలను కానీ, రైతులందరికీ ధైర్యం చెప్పడానికే మీ ముందుకు వచ్చానని మునుపటిలాగా ప్రకటించిన ఆరు నెలలతో సంవత్సరానికి పంట నష్టపరిహారం అందేదని, దొంగలు పడ్డంక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు కాకుండా ఇప్పుడు ఇచ్చే పంట నష్టపరిహారం తొందరగానే మీ అకౌంట్లోకి పడతాయని, అదేవిధంగా కౌలు రైతులకు కూడా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు, ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేసీఆర్ తిలకించారు, ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి,ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సీఎం ఓఎస్డి స్మితసబర్వాల్, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రంజాన్ మాసం

(మొదటి పేజీ తరువాయి)

ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. మసీదులు, ఈద్గాల అభివృద్ధికి, మరమ్మతులకు నిధులిస్తున్నామన్నారు. పేదలకు దుస్తుల పంపిణీతో పాటు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పువ్వాడ వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులకు సిఎం భరోసా

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్లో వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది. జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను కలెక్టర్ విపి గౌతమ్ వివరించారు. సీఎం పర్యటన సందర్భంగా ముందస్తుగా కాంగ్రెస్, బిజెపి నాయకులను అరెస్ట్ చేశారు. ఎలాంటి అవాంచనీయమైన సంఘటనలూ జరుగకుండా సీపి విష్ణు ఎస్.వారియర్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పర్యటించిన మధిర నియోజకవర్గ ఎంఎల్ఏ మల్లు భట్టి విక్కమార్క పాదయాత్రలో ఉండడం వల్ల సీఎం టూర్లో పాల్గొనలేదు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



**భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్) :** టి పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య ' ఆదేశాల మేరకు టి ఎస్ పి ఎస్ సి ఆఫీస్ ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమనికి బయలుదేరిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్ ,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుదీర్ ని,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ ను, రాంప్రసాద్ ని గురువారం తెల్లవారుజామునే పోలీసులు వారి గృహాలకు వెళ్లి నిర్బందించి పోలీస్ స్టేషన్ కి తరలించడానికి భద్రాచల డివిజన్ కాంగ్రెస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని పట్టణ అధ్యక్షుడు సర్లేళ్ల నరేష్ తెలిపారు..

## శ్రీ రామాయణ మహా క్రతువు ప్రారంభం



**భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్) :** భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈనెల 31న జరగనున్న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక వేడుకకు గురువారం నాడు12 కుండడములతో శ్రీ రామాయణ మహా కృతు వు ప్రారంభించిన రుత్వికులు. ముందుగా పట్టాభిషేక యాగశాల వద్ద అగ్ని మధనం చేసి అగ్నిని పుట్టించి మహా క్రతువు ప్రారంభించిన రుత్వికులు. తదుపరి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించి 12 కుండములలో హోమం ప్రారంభించిన రుత్వికులు. శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల ప్రధాన ఆలయం పక్కనగల హోమ శాలలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహించనున్న అర్చకులు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం
### – ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్



**కూసుమంచి, మార్చి 23 (మనం న్యూస్) :** కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని గోరీలపాడు తండా గ్రామ పంచాయితీలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. కంటి చూపుతో బాధపడేవారు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ నెల 23 నుండి ఏప్రిల్ 3 వరకు కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కంటి వెలుగు వైద్య అధికారి షేక్ జానీ ఫాషా, వైద్య సహాయకురాలు సరోజినీ స్థానిక సర్పంచ్ సరస్వతీ, పంచాయితీ కార్యదర్శి సురేష్, మాజీ బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల పరశురామ్, ఎయన్ఎం సుజాత, గ్రామ శాఖ తేజావత్ శ్రీను నాయక్, జీవన్ లాల్, గోపి చందు, చోటి, బాబు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి



**దమ్మపేట, మార్చి 23 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట సిపిఐ కార్యాలయం వద్ద సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించి నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మండల కార్యదర్శి ఎస్కె దస్తగిరి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అమరుడైన కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ చరిత్రను ప్రతి ఒక్కళ్ళు తెలుసుకోవాలని ఆ రోజుల్లోనే స్వతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో ఉరికోయ్యను ముద్దులాడిన వీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు .తంగెళ్ళమూడి శివకృష్ణ .మండల సహాయ కార్యదర్శి.సుంకు పాక ధర్మ .జాన్ బి తుపాకుల శాంతి వెంకట్ నాగార్జున గాజు బోయిన కృష్ణవేణి నక్క నాగమణి సీత బుల్లెమ్మ వెంకటేశ్వరరావు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ సభలను కుదిపేసిన అదానీ సంక్షోభం
### – జేపీసీకి నామ నాగేశ్వరరావు డిమాండ్



**ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో) :** బీఆర్ఎస్ ఎంపీల నిరంతర ఆందోళనతో గురువారం కూడా అదానీ అంశంపై పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించాయి.లోక్ సభ ప్రారంభం కాగానే ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.అదానీ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాల్సిందేనని పట్టుపట్టి డిమాండ్ చేస్తూ ఎంపీలు చేసిన నినాదాలతో పార్లమెంట్ మార్మోగింది. దీంతో స్పీకర్ ఉభయ సభలను వాయిదా వేయగానే , ఎంపీలంతా నామ నాగేశ్వరరావు నాయకత్వంలో పార్లమెంటు ఒకటో నెంబర్ గేట్ వద్దకు చేరుకుని విపక్షాలతో కలసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, ఆందోళన కొనసాగించారు. కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ సంక్షోభం ఉభయ సభలనూ ఇన్ని రోజులుగా కుదిపేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అయినా సరే జెపిసి వేసేంతవరకు రెట్టింపు ఉత్సాహంతో ఆందోళన కొనసాగిస్తామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇప్పటికైనా మోదీ దిగొచ్చి అదానీ అంశంపై జేపీసీ వేసి, ఉభయ సభల్లో చర్చకు అనుమతించాలని నామ డిమాండ్ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు.దేశ ప్రజలకు కావాల్సింది సభలు వాయిదా కాదని , అదానీ అంశంపై జేపీసీ సభల్లో చర్చ అని నామ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అంటే ముఖ్యమంత్రికి ఎందుకంత భయం
### – ముఖ్యమంత్రి వస్తే అరెస్ట్ చేస్తారా : ఆగ్రహం వ్యక్తం చేసిన ఎడవల్లి కృష్ణ



**పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం జిల్లాలోని పంటలు నష్టపోయిన గ్రామాలను సందర్శించడానికి ఖమ్మం వస్తున్న సందర్భంగా టి పి సి సి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ను పాల్వంచ పట్టణ పోలీసులు తన నివాసం లొనే ఈ రోజు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేశారు.ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రజస్వామ్య దేశమా అప్రజస్వామ్య దేశమా అసలు అరెస్ట్ ఎందుకు చేయడం మీము ఏమైనా విధ్వంసాలకు పాల్పడుతున్నామా, ముఖ్యమంత్రి రాకను అడ్డుకుంటాం అని ఏమైనా పత్రిక ప్రకటన ఇచ్చామా కాంగ్రెస్ పార్టీ అంటే కే.సి.అర్ కి ఎందుకు అంత భయం,నీవు తెలంగాణ రాష్టానికి తెలంగాణ ప్రజలకు మంచి చేసి ఉంటే ఇచ్చిన ప్రతి హామీ నిలపెట్టుకొని ఉంటే తెలంగాణ రాష్ట్ర అబివృద్దికి పాటు పడి ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటం అడకపోయి ఉంటే నీవు భయపడే వాడివి కాదు,అరెస్టులకు భయపడేది లేదు నీ ప్రభుత్వం కులే రోజు అతి దగ్గరలో ఉంది రాబోయే ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం ఖబర్దార్ కే.సి.అర్ అంతకు అంత మూల్యం చెల్లించక తప్పదు అని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు.




## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

**అశ్వారావుపేట, మార్చి 23 (మనం న్యూస్) :** నియోజకవర్గ కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ సెంటర్లో గల సర్దార్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి న నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీం మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతిని జరుపుకోవడం చాలా చాలా సంతోషకరమైన విషయమని అతి చిన్న వయసు లోని బ్రిటిష్ వాళ్లకు తలవంచకుండా బ్రిటిష్ వాళ్ళ గుండెల్లో దడ పుట్టించిన టైగర్ సర్దార్ భగత్ సింగ్ అని బ్రిటిష్ వాళ్ళు తనకి క్షమాభిక్ష పెడితే అంగీకరించక తృణప్రాయంగా ప్రక్కన పెట్టిన అమరవీరుడు సర్దార్ భగత్ సింగ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాన్నిన రామకృష్ణ మండల సహాయ కార్యదర్శి సయ్యద్ రఫీ సంగం కృష్ణమూర్తి ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు దుర్నాటి సత్యనారాయణ ఎండి మున్న గద్ద నాగరాజు వగ్గెల అర్జున్ రావు మహిళా మండలి నాయకురాలు చీపుల సత్యవతి దిల్షాద్ రిజ్వాన తదితరులు పాల్గొన్నారు



## మున్నూరు కాపు ఆధ్వర్యంలో దమ్మపేట నలు దిక్కులా తల తోరణం

**దమ్మపేట, మార్చి 23 (మనం న్యూస్) :** దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట గ్రామానికి నలుదిక్కుల తల తోరణాన్ని కట్టడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు చిన్న శెట్టి సత్యనారాయణ చినశెట్టి యుగంధర్ మాట్లాడుతూ దమ్మపేట గ్రామ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని ప్రతి ఒక్క రైతు వ్యాపారస్తులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అలాగే గ్రామానికి ఎటువంటి అనర్ధాలు జరగకుండా ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలియజేశారు ఈ ఆనవాయితీని గతంలో కూడా ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీ ఉందని దీని ప్రకారమే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దమ్మపేట లోని రైతులు వ్యాపారస్తులు మున్నూరు కాపు యువత తదితరులు పాల్గొన్నారు.

## 25న ఆల్ పెన్షనర్స్ ధర్నా

**భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్) :** ఆల్ పెన్షనర్స్‌రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా 25 శనివారం ఉదయం జరుగుతుందని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటలకే భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీసు వద్దగల మన ఆల్ పెన్షనర్స్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని ఇక్కడ నుండే సబ్ కలెక్టరు కార్యాలయంకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

# కొవ్వూరు రైల్వే లైన్ సంగతేమిటో తేల్చండి

### – కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఏవి?
### – కొత్తగా ఎన్ని రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేశారు?
### – లోక్‌సభలో రైల్వే ప్రాజెక్టులపై బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ లిఖితపూర్వక ప్రశ్న

**ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో)** : దేశ వ్యాప్తంగా కొత్తగా ప్రతిపాదించిన, మంజూరు చేసిన కొత్త రైల్వే ప్రాజెక్టుల వివరాలను రాష్ట్రాల వారీగా తెలియజేయాలని లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు గురువారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరారు. అదే విధంగా తెలంగాణలో భద్రాచలం రోడ్డు – సత్తుపల్లి రైల్వే మార్గానికి సంబంధించి ఇప్పటి వరకు సాధించిన పురోగతిని వివరించాలని కోరారు. ఈ రైలు మార్గానికి ఎన్ని నిధులు కేటాయించారో వెల్లడించాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలు, భద్రాచలం పుణ్యక్షేత్రం, అంతర్గత గిరిజన ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే ఈ రైలు మార్గాన్ని కొవ్వూరు వరకు పొడిగించే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. అయితే భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వే లైన్ కోసం తాను ఎన్నో ఏళ్లుగా నామ నాగేశ్వరరావు పోరాడుతున్న విషయం తెలిసిందే. ఈ రైల్వే లైన్ కోసం ఎన్నో సార్లు ప్రధాన మంత్రిని,రైల్వే మంత్రిని కలసి, లేఖలు అందజేయడం జరిగింది. ఫలితంగా నత్తుపల్లి వరకు రైల్వే మార్గాన్ని పూర్తి చేసి, ప్రారంభించిన కేంద్రం కొవ్వూరు వరకు రైల్వే లైన్ ను పొడిగించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నామ పేర్కొన్నారు.ఈ విషయమై కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ రైల్వే ప్రాజెక్టులను రాష్ట్రాల వారీగా కాకుండా జోన్ల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రైల్వే వెబ్సైట్లో పొందుపర్చినట్లు చెప్పుకొచ్చారు. భద్రాచలం రోడ్ – సత్తుపల్లి రైల్లే లైన్ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో కొంత పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, పెండింగ్ లో ఉందన్నారు. భూసేకరణ, అటవీ శాఖ క్లియరెన్స్, సహ భాగస్వామ్యం,అందుకు సంబంధించిన వాటా మొత్తాన్ని జమ చేయడం, చట్టబద్ధమైన అనుమతులు, భౌగోళిక పరిస్థితులు తదితర అంశాలపై ఆధారపడి కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కానీ మంత్రి సమాధానంలో కొత్త ప్రాజెక్టుల వివరాలు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, నిధుల వివరాలు అడిగితే వెల్లడించలేదని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బిజెపితో దేశ భవిష్యత్తుకే ప్రమాదం

### – బిజెపి విధానాలను ఎండగట్టేందుకే జన చైతన్య యాత్రలు
### – సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి



**నేలకొండపల్లి, మార్చి 23 (మనం న్యూస్)** : బిజెపి అనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా దేశ భవిష్యత్తుకే ప్రమాదం పొంచి ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయువుపట్టుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు.ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. విద్యా వ్యవస్థను కాషాయకరణ చేస్తూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన విద్యార్థిని విద్యార్థులు యువతపై భూత వైద్యం జ్యోతిష్య శాస్త్రాలను బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తుందన్నారు. సంక్షేమం, సామాజిక న్యాయం, మతసామరస్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు టీములతో బస్సు యాత్రలను ప్రారంభించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 25న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావు సారథ్యంలో కొనసాగుతున్న బస్సు యాత్ర నేలకొండపల్లి మండల కేంద్రానికి ఉదయం 9 గంటలకు చేరుకుంటుందన్నారు. ఈ యాత్ర సందర్భంగా మండల కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, సిరికొండ ఉమామహేశ్వరి, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, బండి రామమూర్తి, పెద్దిరాజు నరసయ్య, మందడపు మురళీకృష్ణ, ఎరదేశి నరసింహారావు, భూక్య వీరు నాయక్, రాసాల నవీన్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కోటమైసమ్మ పవిత్రోత్సవాలు



**కారేపల్లి రూరల్, మార్చి 23 (మనం న్యూస్)** : మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలలోని కోటమైసమ్మ అమ్మవారి పవిత్రోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ప్రతి సంవత్సరం నిర్వహించే పవిత్రోత్సవాలు ఈ నెల 23 నుండి మూడు రోజులు పాటు జరుగనున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ ఆధ్వర్యంలొ ఉదయం నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావాచనము, పంచగవ్య ప్రాసన, రక్షాబంధనం, దీక్షాధారణ, అఖండదీప స్థాపన, మంటప ఆరాధాన, సాయంత్రం అమృత పాశుపతహోమము, మంత్రపుష్పములు, దర్బార్‌సేవ, నక్షత్ర హారతుల పూజలు, అనంతరం తీర్ధప్రసాదాలు అందచేశారు. పవిత్రోత్సవాల సందర్భంగా ఏర్పాట్లన్ని పూర్తి చేసినటు ఆలయ ఛైర్మన్ పర్సాపట్టాభిరామారావు, కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలాచార్యులు తెలిపారు. కాగా బ్రహోత్సవాల సందర్భంగా దేవాలయ మండపంలొ ఇల్లందుకు చెందిన రావూస్ మల్టీ స్పెషాలిటీ డెంటర్ హాస్పటల్ యజమాని రవికుమార్, హైద్రాబాద్‌కు చెందిన వారాహి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని మిరియాల చంద్రమోహన్, ఆధ్వర్యంలొ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని ఇల్లందుకు చెందిన తాటిపల్లి సుబ్బారావు, కండే రమేష్, ఏలూరి మధు, సైఫా రాజు, చందా చంద్రశేఖర్, పుల్లూరి సతీష ఎన్ ఆనందరావు, గండే సురేష్, కండే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

### – టియూడబ్ల్యూజె ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే
### – రాష్ట్ర నాయకులు రమణారెడ్డి



**భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్)** : టియూడబ్ల్యూజె (ఐజెయూ) భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే కార్యక్రమం గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి భగతసింగ్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. అమరవీరుడు భగతసింగ్ స్ఫూర్తితో పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని, పాత్రికేయులపై దాడులు అడ్డుకోవాలని నినాదాలు చేశారు. భగత్ సింగ్ కి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు బి. వి. రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్ కుమార్లు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ లపై నిర్బంధం సరైనది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పత్రికలు, చానళ్ళు ప్రభుత్వ వైపల్యం ఎత్తి చూపినప్పుడు వాటిని సరిచేసుకోవాలేకాని మీడియా పై, జర్నలిస్ట్ లపై ఆంక్షలు విధించడం, నిర్బంధం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. జర్నలిస్ట్ లకు అండగా టి యూ డబ్ల్యూ జె (ఐ జె యూ )ఉంటుందని, నిరంతర పోరాటం చేస్తుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోడూరు సత్యనారాయణ, యూనియన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు తోకల నాగేశ్వరావు (ప్రింట్ ), పోకల శ్రీనివాస్ (ఎలక్ట్రానిక్ ), ప్రధాన కార్యదర్శి శ్రీహరి, శ్రీపాద శ్రీధర్, యర్రంశెట్టి కృష్ణ , జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జ్ఞానేందర్,పిల్లి రాజు, సత్యానంద్, చారుగుళ్ల రమేష్, లక్ష్మి నరసింహ రావు (నాయుడు ), దిలీప్ కుమార్, బాబు,వెంకట్,అన్వేష్ రెడ్డి, జయరామ్, లక్ష్మీకాంత్, సతీష్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ పోరాటం ముందు తరాలకు ఆదర్శం

### – వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య



**ఆళ్లపల్లి, మార్చి 23 (మనం న్యూస్)** : భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖాలు దేవ్, పోరాటం మరువలేనిదని నునుగుమీసాల వయసులోనే దేశం కోసం పోరాడి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన నిజమైన దేశ దేశభక్తులు అని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి, దేశభక్తి ముందు తరాల వారికి ఆదర్శంగా నిలిచినయీ అన్నారు. ఈ కార్యక్రమంలో నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, మలిపెద్ది లాజర్, సురేందర్, యూనిస్, గణేష్, దుర్గేష్, తిరుమలేష్, ప్రకాష్, వీరేందర్ ,బన్నీ, స్వామి, మహేష్, జయపాల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు..



# వైయస్సార్ తెలంగాణ పార్టీలోకి భారీ చేరికలు

**పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్)** : కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లో నెహ్రూ నగర్, వికలాంగుల కాలనీ, జయమ్మ కాలనీ కి చెందిన బిఆర్ఎస్, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ల నుంచి 200 మంది కార్యకర్తలు వైయస్సార్ తెలంగాణ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ షేక్.ఖలీల్ పాషా సమక్షంలో పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారుసందర్భంగా ఖలీల్ పాషా మాట్లాడుతూ సంక్షేమ పాలన వైఎస్ షర్మిల అక్క తోనే సాధ్యం అని,పేదల బతుకులు మారాలంటే,తెలంగాణ రాష్టం కు వైయస్ షర్మిల రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని, ఇక మీద మా ప్రయాణం వైయస్సార్ తెలంగాణా పార్టీ తోనే అని వైయస్ షర్మిల రెడ్డి ని ముఖ్యమంత్రి చెయ్యడమే మా లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమం లో వైయస్సార్ తెలంగాణా పార్టీ రాష్ట్ర యువజన విభాగం సభ్యులు భూక్యా తేజ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గంగుల సాయి రెడ్డి, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బండి నాగరాజు,పాల్వంచ మండలం ముస్లిం ఇంచార్జి ఎస్.కె.అమీర్, ఎస్సీ సెల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.పార్టీ లో చేరినవారు కాల్వ ప్రవీణ్,యరణం ప్రవీణ,వి.నాగరాజు,అల్లి వెంకట రామ రావు,యు.మధు, జంగం.రవి, బోడ.పేతురు, రాయపూడి.లక్సమాన్,బండి.తులాసమ్మ, నల్లపోతుల దాన, కందూరి.స్రవంతి,యర్రం దుర్గ,లక్ష్మి,మీనా,ప్రియా,శ్రావణి. తదితరులు పాల్గొన్నారు.

## శోభారాణికి డాక్టరేట్ ప్రధానం



**కారేపల్లి రూరల్, మార్చి 23 (మనం న్యూస్) :** మండల పరిధిలోని మాధారం డోలమైట్ మైన్స్ పర్సనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న చిట్టిరాజు భార్య దొడ్డ శోభారాణికి డాక్టరేట్ అందుకున్నారు. ఈవిషయాన్ని విశ్వవిద్యాలయ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ సిపి వర్ధిని శోభారాణికి డాక్టరేరట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఓదేలు మండలం కొలనూరు గ్రామంలో జన్మించిన శోభారాణి ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్‌డిలో భాగంగా వరంగల్ జిల్లాలో వితంతువుల సమస్యలు, వాటిని తట్టుకుని జీవించటానికి అనుసరిస్తున్న విధానాలు అనేఅంశంపై పరిశోధనలు చేసిన ఫలితంగా డాక్టరేట్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం రోడా మేస్త్రి కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్ హైద్రాబాద్ రిటైర్ రీడర్ డాక్టర్ ఆనంద్‌రాజ్ పర్యవేక్షణలో ఈ పరిశోధన చేశారు. పెద్పల్లి జిల్లా ఓదేలు మండలం కొలనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పదవతరగతి వరకు విద్యనభ్యసించి, గడ్పిల్లి గారమంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో ఇంటర్ పూర్తి చేసి హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆదే కళాశాలలో పార్ట్‌టైం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఏడు సంవత్సరాలు పనిచేశారు. శోభారాణికి డాక్టరేట్ రావడం పట్ల విద్యార్థులు, బంధుమిత్రులు, మైన్స్ యామజాన్యం అభినందనలు తెలిపారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటితలంబ్రాలు



**పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** ఈనెల 30న పాల్వంచ లోని జరగబోయే శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు వొలిచే కార్యక్రమం గురువారం శాస్త్రి రోడ్ లోని దశావతారములు గల శ్రీ సీతారామాలయం నందు వేద పండితులు శ్రీ గోపాలచార్యులచే నిర్వహించారు . గురువారం నుండి 29 తారీకు బుధవారం ఉదయం వరకు భక్తులు ఇళ్ల దగ్గర కూడా గోటి తలంబ్రాలు ఒలిసి తలంబ్రాలను మేళతాళాలతో దేవాలయానికి తీసుకొని వస్తారని ఆలయ ఈవో రజినికుమారి మరియు మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ తెలియజేశారు మరియు ఈరోజు గోటి తలంబ్రాలు ఒలిచే కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవాదళ్ మహిళ భక్తులు చలవాది రాజ్యలక్ష్మి,చేతిరాల స్రవంతి , చందా శ్రీదేవి,వారణాసి ధనలక్ష్మి, రాయపూడి అశ్విని,రంగా శిరీష,సుంకు హారిక,పాలకుర్తి సుమ,అంగులూరి, కల్పన,గుబ్బ దుర్గ,వందనపు గౌరీ,దేవరశెట్టి స్వప్న,అయిత ఝాన్సీ,వంకదార ఇందిరా,గుండా ప్రసన్న,జూలూరి శమంతకమణి,తదితరులు పాల్గొన్నారు

## కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు



**మధిర, మార్చి 23 (మనం న్యూస్):** మధిర మూడో సెక్టార్ సూపర్వైజర్ అన్నపూర్ణమ్మ గురువారం నిదానపురం హైస్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కిషోర్ బాలికలకు సిరి ధాన్యాల గురించి వ్యక్తిగత శుభ్రత పై, అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిదానపురం సెకండ్ సెంటర్లో తల్లుల సమావేశం నిర్వహించి సిరి ధాన్యాల అవగాహన, ఏనీమియా గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, సెక్రటరీ హరికృష్ణ, హై స్కూల్ హెచ్ఎం, రమణయ్య, అంగన్వాడి టీచర్ హైమావతి, కృష్ణకుమారి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం డే సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి



**కరకగూడెం, మార్చి 23 (మనం న్యూస్):** పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికారంగ అస్తిత్వాన్ని పరి రక్షించాలని పాత్రికేయుల వృత్తి, వేతన భద్రత, హక్కులను పరి రక్షించాలని, పాత్రి కేయులపై దాడులను అరికట్టాలని కోరుతూ గురువారం కరకగూడెంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నియోజకవర్గం కార్యదర్శి తిప్పని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫరూఖ్, ఇల్లందుల సురేష్, బుడగం ప్రవీణ్, అఫ్రోజ్, సాయికిరణ్, రఫీ, భిక్షపతి, ప్రేమ్, మోహంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలి

**– ఎంపిపి శకుంతల కిశోర్ – 9 అంశాలు...21 పంచాయతీలు..27 అవార్డులు**

**– గిద్దవారి గూడెం గ్రామానికి 4 అవార్డులు**



**కారేపల్లి, మార్చి 23 (మనం న్యూస్) :** పంచాయతీలు సుస్థిరమైన అభివృద్ధి, లక్షా ్యలు సాధించే దిశగాత ప్రతి ఒక్క ప్రజాప్రతినిధిని, అధికారి కృషి చేయాలని సింగరేణి మండల ఎంపిపి మాళోత్ శకుంతల కిశోర్ అన్నారు. దీనదయాళ ఉపాధ్యాయ పంచాయతీ రాష్ట్ర వికాస్ పురస్కార్‌లో భాగంగా 2021-22 సంవత్సరానికి జాతీయ పంచాయతీ అవార్డును గురువారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఆయా పంచాయతీ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు అందచేశారు. ఈసందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మిగిలిన పంచాయతీలు సైతం అవార్డులు సాధించడానికి అర్హత ఉన్నా, చేసిన పనిని చెప్పడంలో ఉన్న సాంకేతిక లోపంతో రాలేదన్నారు. పంచాయతీల అభివృద్ధి అనేది దేశాభివృద్ధికి సూచికగా నిలుస్తుందని, 9 అంశాలలో అవార్డు రావడంతో మండలంలోని పంచాయతీల అభివృద్ధికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. అవార్డు తీసుకున్న ప్రతి ఒక్కరూ గుర్తుగా కనీసం ఒక మొక్కను నాటి బ్రతికించాలని ఎంపిపి కోరారు. కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదరికవిముక్త పంచాయతీ, ఆరోగ్యకరమైన, మహిళల, బాలబాలికల స్నేహపూరకమైన, స్వయం సమృద్ధి మౌళిక వసతుల, పచ్చదనం పరిశుభ్రత, సుపరిపాలన, సామాజిక భద్రత, త్రాగునీరు స్వయం సమృద్ధి పంచాయతీలు అనే 9 అంశాలకు సంబంధించి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు 21 పంచాయతీలకు 27 అవార్డులు వచ్చాయన్నారు. పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, పాలక బృందం పనితీరుకు నిదర్శనంగా ఈ అవార్డులు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో అవార్డు సాధించాలని అకాంక్షించారు. కాగా అత్యధికంగా గిద్దవారిగూడెం 4 అంశాలలో అవార్డు పోందింది. మహిళల, బాలబాలిక స్నేహపూర్వకమైన, సామాజిక భద్రత, త్రాగునీరు స్వయంసంమృద్ది విభాగాలలో అవార్డు సాధించిందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, ఎంపివో రాజారావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో గ్రామాలలో మంచి వాతావరణం నెలకొంటుంది

**– ముగిసిన కొమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలు**



**కారేపల్లి రూరల్, మార్చి 23 (మనం న్యూస్) :** క్రీడలతో గ్రామాలలో మంచి వాతావరణం నెలకొంటుందని సర్పంచ్ కల్తి భద్రమ్మ అన్నారు. ఉగాది, పోలేరమ్మ జాతర సందర్బంగా మండల పరిధలోని కొమ్ముగూడెం గ్రామంలో నిర్వహించి కొమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ నేడు దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎందరో క్రీగాకారులు గ్రామీణ స్థాయిలో ఇలా జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచినవారే అన్నారు. ఇలాంటి క్రీడల వల్ల భవిష్యత్తు తరాల వారు మొగ్గు చూపి సరదాగా ఆడుతూ వారి జీవితాన్ని మలుపుతిప్పే ఉద్యోగాలు సైతం పొందే అవకాశం ఉందని, మండలంలో అనేకమంది క్రీడాకారులు ఉద్యోగం పొందిన సందర్బం ఉందన్నారు. పోటీలలో పాల్గొనే వారికంటే వారిని పోత్రహించే వారు గొప్పవారని, పోటీలు విజయవంతంగా నిర్వహించేందుక సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందించారు. పోటీలలో గెలుపోందిన విజేతలకు 20016రూపాయల మెదటి బహుమతి ఖమ్మంలోని శశి మల్టీస్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ దమ్మాలపాటి శ్రీనివాస్‌రావు, 16016రూపాయల రెండవ బహుమతి సాయి బ్రిక్స్ యజమానికి పాకాలపాటి దామోదర్, 12016 రూపాయల మూడవ బహుమతి చీమల నాగేంద్రబాబు, 8016 రూపాయల నాలుగవ బహుమతి ఈసం రాజు, లక్ష్మి, 5016 రూపాయల ఐదవ బహుమతి కేసగారి రాంమూర్తి, ఉపేందర్, స్థానిక సర్పంచ్ కల్తి భద్రమ్మలు వితరణగా అందేశారు. కాగా ఈ పోటీలలో మొదటి బహుమతి గౌందిగూడెం, రెండవ బహుమతి పుటానీ తండ, మూడవ బహుమతి కొమ్ముగూడెం, నాలుగవ బహుమతి బర్లగూడెం, ఐదవ బహుమతి అశోక్‌నగర్‌లు గెలుపోందారు. ఈకార్యక్రమంలో కాటేపల్లి కార్తీక్, కల్తీ రాంబ్రహ్మం, అడపా పుల్లారావు, వర్సా చంద్రశేఖర్, సింగ్ వెంకన్న, ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బండ్ల రాంబాబు, వై రామారావు, కల్తీ లక్ష్మయ్య, కల్తీ కిరణ్, ముక్తి రాంప్రసాద్, ముక్తి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి

**– డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీని ప్రజల్లో మరింత బలోపేతం చేసేలా ఆత్మీయ సమ్మేళనాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని, అందులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఈనెల 26 నుండి చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పాల్వంచ మండలంలోని పాండురంగాపురం, ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం), మొండికట్ట,యానంబైల్, కిన్నెరసాని,కోడిపుంజులవాగు,పునుకుల జడ్పిటిసి సభ్యులు బరపటి బి ఆర్ ఎస్. మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం,వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య లతో కలిసి కొత్వాల విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ ఈనెల 26 తేదీన పాండురంగాపురం గ్రామంలో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు తో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారన్నారు. పార్టీ శ్రేణులు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయడమే సమ్మేళనాల ప్రధానోద్దేశమన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి సభ్యులు బరపటి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, వైస్ ఖ్క మార్గం గురవయ్య, ఎంపీటీసీలు ఉంద్రాతి రవి,అజ్మీర నేజీ,సర్పంచులు జీవన్ రెడ్డి, రమేష్,సాధు,గోపి,సొసైటీ డైరెక్టర్లు సామ జనార్దన్ రెడ్డి,భూక్య కిషన్,నిమ్మల సువర్ణ, బిఆర్ఎస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, వీరారెడ్డి,సంపత్ రెడ్డి,కలగట్ల నాగిరెడ్డి,వెంకటనారాయణ,కొంగర అప్పారావు,పునుకుల ఉదయ్, పవన్,కొండలరావు,సామా వెంకటరెడ్డి,బై శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వసంతి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**ఎర్రుపాలెం,మార్చి 23 (మనం న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు నిర్వహించ బడుతున్న శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2 వ రోజు చైత్ర శుద్ధ తదియ గురువారం ఉదయం 8 గంటల నుండి అనుస్థానములు, గోపూజ, మండపారాధనలు, అగ్ని ప్రతిష్టపన కార్యక్రమములు, ఉదయం 9:30 నుండి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ ఉచిత అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సపరింటెండెంట్ బి.శ్రీనివాస్, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, అర్చకులు, సిబ్బంది భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుడు మృతి

### – నివాళులు అర్పించిన సర్పంచ్ పాయం నరసింహారావు



**కరకగూడెం, మార్చి 23 (మనం న్యూస్):** కరకగూడెం మండలం సిరిమల్లె గ్రామ పంచాయతీకి చెందిన గోంది, పిచ్చయ్య (52) పంచాయతీ కార్మికుడు, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైంది మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాదు ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి చెందిన వార్త తెలియగానే గ్రామ ములో విషాద ఛాయాలనుకున్నాయి గత సంవత్సరం తల్లి చనిపోగా రోడ్డు ప్రమాదంలో తండ్రి చనిపోవడంతో ఇద్దరు కొడుకులు, అనాథ అయ్యారు, విషయం తెలుసుకున్న సర్పంచ్ దాన సంస్కారాలకు దగ్గరుండి ఏర్పాట్లు పూర్తి చేశారు. అతని కుటుంబానికి అండగా ఉందామని ఆయన భరోసా ఇచ్చారు.

# ఘనంగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

### – బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖాసీం మెగా ఫ్యాన్స్




**పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఖాసిం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు అధ్వర్యంలో రామ్ చరణ్ పుట్టినరోజు వారోత్స వాలలో బాగంగా ఈరోజు పాల్వంచ లక్ష్మి దేవి పల్లి లో ఉన్నటువంటి సాయి బాబా గుడి నందు ప్రత్యేక పుజా కార్యక్రమం నిర్వహించి. యాచకులకి అల్పాహారం అందించే కార్యక్రమం చేపట్టారు. న్యూ పాలవంచ మెగా ఫ్యాన్ అధ్యక్షుడు ఖాసిం మాట్లాడుతూ రామ్ చరణ్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్ళు ఆరోగ్యతో ఉండాలని.త్రిబుల్ ఆర్ లాంటి మరెన్నో హిట్ సినిమాలు తీయాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నానాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం,మస్తాన్, నాగరాజు,భాషా,రహిం,బాలాజీ,భాను, సిద్దు, భూషణం, రసుల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేయాలి

### – నాక్ కమిటీ దృష్టికి పలు విషయాలను తీసుకువెళ్లిన పూర్వ విద్యార్థుల సంఘం



**భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్ ) :** భద్రాచలం ప్రభుత్వా డిగ్రీ కళాశాలను నాక్ బృందం గురువారం సందర్శించింది. మన పూర్వ విద్యార్థుల సంఘం తరపున కళాశాల అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలను కమిటీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం తరపున నాక్ కమిటీని ఘనంగా స్వాగతించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మన పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లే అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో) :** లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం, నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (11) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను 21 రోజుల లోపు ఆయా శాఖలకు సంబంధించిన అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. అనుమతులు జారీకి సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పిదపనే అనుమతులు జారీచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, ఇరిగేషన్ సి.ఇ. శంకర్ నాయక్, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాథ్, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఎ.డి. శ్రీనివాసులు, ఎస్. ఇ. అర్ అండ్ బి. లక్ష్మన్, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.వి.కె. శ్రీనివాస్, మధిర, వైరా, మునిసిపల్ కమీషనర్లు రమాదేవి, అనిత, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, వైరా రఘునాథపాలెం, తహాశీల్దార్లు శైలజ,సుమ, అరుణ నరసింహారావు, ఇరిగేషన్ అధికారులు, పాల్గొన్నారు.

# పొంగులేటి శీనన్నతోనే నా ప్రయాణం

### – అభివృద్ధికి నోచుకోని భద్రాచలం
### – శ్రీరాముని కూడా మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
### – 25న భద్రాచలంలో పొంగులేటి శీనన్న ఆత్మీయ సమావేశం : తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్) :** తన రాజకీయ ప్రస్థానంలో పొంగులేటి శ్రీనన్న తన పట్ల చూపించిన ఆదరభిమానాలతో తన రాజకీయ ప్రస్థానం పొంగిలేటి శీనన్నతోనే నడుస్తానని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ , రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తను రాజకీయాల్లోకి రావాలని కోరడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేస్తే సమయంలో ప్రభుత్వానికి కట్టాల్సిన పరిహారాన్ని పొంగులేటి శీనన్న ఇచ్చారని, 2014 ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయనాని, అప్పటి వైఎస్ఆర్సిపి తరపున పోటీ చేసిన అభ్యర్థులు ముగ్గురు విజయం సాధించగా, ఎంపీ స్థానానికి పొంగులేటి శ్రీనన్న విజయం సాధించారు రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్ర అభివృద్ధి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అప్పటి టిఆర్ఎస్ పార్టీలో చేరాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరడంతో జిల్లా అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగిందని వెంకట్రావు తెలిపారు. పార్టీలో చేరిన తర్వాత జిల్లా అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు కేటాయించకపోగా పొంగులేటి వర్గంపై వివక్ష చూపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి 100 కోట్లు , పంపు ప్రాంతాలకు వైకోట్లు అని ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని ,నియోజకవర్గంలో పేదలకు డబల్ బెడ్ రూమ్ నిర్మించలేదని ఇలా అనేక హామీలు ముఖ్యమంత్రి గాలికి వదిలేసారని బిఆర్ఎస్ నాయకులుగా ప్రజలకు మొహం చూపించలేని పరిస్థితి వచ్చే ఎన్నికల్లో ఎలా ఓట్లు అడగాలి వెంకటరావు ఆవేదన వ్యక్తం చేశారు. మొదట్నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచుతుడిగా పనిచేస్తున్న కాబట్టే శీనన్న తోనే నా రాజకీయ ప్రయాణం అని ఆయన అన్నారు . జిల్లా అభివృద్ధి చెందాలంటే మంచి నాయకత్వం ఉండాలని అది శీనన్నతోనే సాధ్యం అవుతుందని వెంకట్రావు తెలిపారు . 25 తేదీన భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పొంగులేటి శీనన్న ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశానికి నియోజకవర్గ ప్రజలు శీనన్న అభిమానులు అధిక సంఖ్యలో రావాలని ఆయన కోరారు ఈ సమావేశంలో తాళ్లూరి బ్రహ్మయ్య రామాకాంత్ ,రజినీకాంత్, గంట కృష్ణ, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శుభకృత్ నామ సవంత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలి

### – సింగరేణి డైరెక్టర్ మల్లెల సుబ్బారావు



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 23 (మనం న్యూస్) :** తెలుగు సంవత్సరాది శ్రీ శుభకృత్ నామ నూతన సవంత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) మల్లెల సుబ్బారావు ఆకాంక్షించారు. పట్టణంలోని బజనమందిర్ ఏరియా విద్యాపరిషత్ హాలునందు జరిగిన పంచాంగ శ్రవణం, బ్రాహ్మణ సమాఖ్య ముద్రించిన తెలుగు సంవత్సరాది క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటిని ఆచరిస్తూ భవిష్యత్ తరాలని వాటిని అందించాలని కోరారు. మానవ జీవన విధానాన్ని సరిదిద్దిన మతమని, హిందూమతంలో జ్ఞానాన్ని పెంచుకునేందుకు మహర్షులు వేదాలను అధ్యయనం చేసేవారాన్నరు. నేను అనే సంకుచితవావం నుంచి మనము అని గ్రహింపచేసే విశాలభావాన్ని అలవారిచేదే ఆధ్యాతిమిక తత్వమన్నారు. శ్రీనివాసశర్మ పంచాంగా శ్రవణం చేశారు. కార్యక్రమంలో అధికారులు జె.జానకిరామ్, సిఅప్ప కృష్ణ, డాక్టర్ చంద్రమోహన్, సమాఖ్య నాయకులు శుభ శర్మ, ఎస్.వి.రమణమూర్తి, ఉమామహేశ్వర్ రావు, బి. సత్యనారాయణ మూర్తి, పాండురంగా చారి, రాజారామ్, కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# నర్మద సినిమా టీజర్ ఆవిష్కరించిన సింగరేణి రిటైర్డ్ జిఎం ఆనందరావు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి) :** జెమిని సమర్పణలో ఆళ్ల రాఘవ నిర్మాతగా, సుభా కర్ దర్శకత్వంలో స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కళాకారులతో నిర్మించబడిన నర్మద సినిమా టీజర్ ను సింగరేణి రిటైర్డ్ జిఎం అందెల ఆనందరావు మరియు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ వరుస సినిమాలు తీస్తున్న ప్రతిభగల దర్శకుడు శుభాకర్ ఎంతైనా అభినందనీయుడని తెలిపారు. కవిగా, రచయితగా, నటుడిగా, సంగీత దర్శకుడిగా, సౌండ్ ఇంజనీర్ గా దర్శకుడిగా ఆల్ రౌండ్ ప్రతిభను కనబరుస్తూ, సినిమా మీద ఉన్న మక్కువతో, ధరణి, గౌతమి లాంటి సినిమాలను ఇదివరకే తీసి శభాష్ అనిపించుకుని ఇప్పుడు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నర్మద లాంటి ఒక మంచి సినిమాను పూర్తిచేసి, మన జిల్లా కళాకారులను ప్రోత్సహించడమే కాకుండా, కొత్తగూడెం కీర్తి ప్రతిష్టలను సినిమా రంగంలో రెపరెపలాడిస్తున్న శుభాకర్ ఎంతైనా అభినందనీయుడని తెలిపారు.గౌరవ అతిథిగా హాజరైన సింగరేణి లైసన్ ఆఫీసర్ మరియు తెలంగాణ బాలోత్సవ్ అసోసియేట్ అధ్యక్షులు కలవల చంద్రశేఖర్ మాట్లాడుతూ, సినిమా నిర్మాణం ఎంతో ప్రయాసలకు ఓర్చినదని తాము పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేస్తే సినిమా సక్సెస్ అయినట్లేనని భవిష్యత్తులో ఈ చిత్ర నిర్మాణ టీంకు మరియు దర్శకులు శుభకర్ కు తప్పకుండా ఆర్థికమైన తోడ్పాటు అందిస్తానని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. కొత్తగూడెం కళలకు నిలయమని ఇక్కడి నుండే ప్రముఖ దర్శకులు అనురాగవపూడి కొండా విజయ్ కుమార్, ప్రముఖ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ కమలాకర్ నటులు చిత్రపురి సొసైటీ మరియు 24 క్రాఫట్స్ సభ్యులు తాండూర్ ధనరాజ్, బాహుబలి వినయ్ గణేష్, పవన్, కనకరాజ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ మరియు దర్శకులు ప్రభురాజ్ తదితరులు సినీ రంగంలో ప్రముఖ స్థానాల్లో ఉన్నారని అదేవిధంగా శుభాకర్ కూడా త్వరలో సినీ రంగంలో అత్యున్నత స్థానాన్ని అధిరోహిస్తారని హర్షద్వానాల మధ్య ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నిర్మాత ఆళ్ల రాఘవ సినీ నటులు తాండూర్ ధనరాజ్, ప్రముఖ సినీ నటులు కనకరాజ్, ప్రముఖ కొరియోగ్రాఫర్ మరియు సినీ దర్శకులు ప్రభురాజ్, ప్రముఖ గాయకులు అల్లిశంకర్ సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి మునిల సామాజిక సేవా దురంధరులు మందా హనుమంతు, కొప్పరి నవతన్ సురేష్ విజయ్ లతోపాటు ప్రముఖ యాంకర్లు పవన్ శశికళ ఈ చిత్రంలో నటించిన నటీనటులు యోగా నాగేశ్వరరావు, చెన్నారావు, గంగవరపు దేవా కుడికాలు ఆంజనేయులు, సుందరమ్మ పూజ సంధ్య .పి ఆర్ ఫంక్షన్ హాల్ అధినేతలు రాజయ్య, అజయ్ తదితరులుపాల్గొన్నారు.

# నాడు భగత్ సింగుకు ..నేడు ప్రజాస్వామ్యానికి ఉరితాడు

**– దేశ రక్షణకోసం వామపక్ష, ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఏకంకావాలి**

**– సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భగత్సింగ్ 92వ వర్ధంతి**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి) :** దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి స్వాతంత్రోద్యమంవైపు నడిపించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ మెడకు ఉరితాళ్ళు భిగించి హతమార్చితే.. మతోన్మాద ముసుగులో స్వదేశ పాలకులు నేడు ప్రజాస్వామ్యానికి ఉరితాళ్ళు బిగించి హత్య చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నర్సయ్య అన్నారు. సర్దార్ భగత్సింగ్, రాజగురు, సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో అమరవీరుల చిత్రపతాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిదంగా పట్టణ పరిధిలోని రామవరం, 2 ఇంక్లైన్, బాబూక్యాంపు ఏరియాల్లోని భగత్ సింగ్ విగ్రహాలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ పాలన నాటి బ్రిటీష్ తెల్లదొరల, రజాకార్ల పాలనను తలపిస్తోందని, చట్టసభల్లో ఉన్న మందబలంతో రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ నిరంకుషపాలనను కొనసాగిస్తున్నారని, మరోవైపు ప్రజలు నిర్మించుకున్న 400కు పైగా ప్రభుత్వ సంస్థలను ఆదానీ, అంబానీలాంటి కుభేరులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్రం వేగంగా అడుగులు వేస్తూ ఉద్యోగులను, కార్మికులకు రోడ్డుపాలే చేసే చర్యలకు పూనుకుంటోందని అన్నారు. రాష్ట్రాల విభజన చట్టంలో హామీ మేరకు బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయబోమని కేంద్రం తేల్చిచెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, కె.రత్నకుమారి, నాయకులు తుమ్మ నర్సయ్య, బోయిన విజయ్ కుమార్, గుత్తుల శ్రీనివాస్, రవికిరణ్, రూపేష్, విజయలక్ష్మి, సోమయ్య, జోసఫ్, రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందస్తు అరెస్ట్



**అశ్వారావుపేట, మార్చి 23 (మనం న్యూస్) :** బోనకల్ మండలంలో సిఎం పర్యటన సందర్భంగా తెల్లవారుజామున మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను స్థానిక పోలీస్ స్టేషన్లో ముందస్తుగా అరెస్టు చేసినారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయటం దుర్మార్గమైన చర్య, ఇదీ మీ నియంత దోరణికీ పరాకాష్ఠ. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కని... ఆ హక్కును బిఆర్ఎస్ ప్రభుత్వం కాలరాయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఇలాంటి నిర్బంధాలు చూడలేదని బిఆర్ఎస్ పాలన నియంత పాలన తలపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ తప్పిదాలను ఎక్కడ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తోందన్న భయంతోనే పోలీసుల ద్వారా అక్రమ అరెస్టులు చేయించి . ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కి, పాలన కొనసాగించుకోవాలనుకోవడం సరైంది కాదని తెలిపారు. ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు పిలిపించడం చూస్తే ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా.? లేక నిరంకుశత్వంలో ఉన్నామా.? అర్థం కావడం లేదు అన్నారు అక్రమ అరెస్టులను కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేవని కాంగ్రెస్ పార్టీకి ప్రజల అండ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నకేశవరావు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు మహేష్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి జల్లిపల్లి దేవరాజ్ లను ముందస్తుగా అరెస్టులు చేసినారు

# రైతులను ఆదుకోవాలని సిపిఐ, ఏఐకెఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు వినతి



**బోనకల్, మార్చి 23 (మనం న్యూస్):** బోనకల్ మండలంలో గోవిందపురం, లక్ష్మీపురం, రామాపురం, గార్లపాడు గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను సిపిఐ మరియు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధి బృందం కలిసి మెమోరండం సమర్పించింది. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం వచ్చిన ముఖ్యమంత్రిని కలిసి ఈ మేరకు మెమోరండం సమర్పించనైనది. ఇటీవల కురిసిన వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న వరి, పెసర బొప్పాయి కూరగాయల పంటలకు తీరని నష్టం వాటిల్లిందని. ఆరుగాలం కష్టపడి పెట్టుబడులు పెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలకు పంట కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. మొక్కజొన్న పంటకు 40 వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చ సమయంలో పంటలు నష్టపోవడం రైతాంగానికి పెద్ద నష్టవాటిల్లింధన్నారు. కౌలుకు తీసుకొని పంటలు వేసిన కౌలు రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని వారు వాపోయారు. వరి, మిర్చి, పత్తి, మామిడి, పెసర ఇతర పంటలకు కూడా నష్టవాటిల్లిందని,కావున ప్రభుత్వం తక్షణం నష్టపరిహారాన్ని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ముఖ్యమంత్రి గారికి వినతి పత్రం అందజేసింది. వర్షానికి నష్టపోయిన ఎకరానికి 50000 మిగిలిన పంటలకు 30 వేల రూపాయలు చొప్పున రైతాంగాన్ని ఆదుకోవాలనివిజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన కౌలు రైతు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నాయకత్వంలలో ప్రతినిధి బృందంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరవు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్,ఎస్కే షాబీర్ పాషా,ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్, ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, బెజవాడ రవిబాబు, జిల్లా సమితి సభ్యులు యంగళ ఆనందరావు, తూము రోషన్కుమార్ , కౌలు రైతు నాయకులు జక్కుల రామారావు తదితరులు ఉన్నారు.

# 25, 26 తేదీల్లో క్యాన్సర్ గుర్తింపు క్యాంపుః డిఆర్ఓ



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి) :** చేతన ఫౌండేషన్ మరియు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వైద్యుల బృంద సహకారంతో ఈ నెల 25, 26వ తేదీన కొత్తగూడెం క్లబ్లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం డిఆర్ఓ అశోక్ చక్రవర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ శిరీషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్యాన్సర్ అనుమానిత లక్షణాలతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మానని పుండు, కురుపులు, రొమ్ము, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం, కణతులు గట్టి పడటం, రోజులు తరబడి అజీర్ణ సమస్య, ఆహారం మింగడం కష్టంగా ఉండడం, జీర్ణాశయం, మలమూత్ర విసర్జన వ్యవస్థలో అకస్మాత్తు మార్పులు, మహిళలలో తెల్లబట్ట కావడం, సకాలంలో బహిష్టు రాకపోవడం లాంటి లక్షణాలూంటే పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. రు.కోటి విలువైన మొబైల్ ల్యాబ్ సహాయంతో అత్యాధునిక పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహిస్తారన్నారు. మెమోగ్రఫీ, గర్భాశయం స్కానింగ్, పాప్ స్మియర్, ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా నిర్వహించి రిపోర్టులు అందజేస్తామన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగిన తెల్ల రేషన్ కార్డుదారులకు హైదరాబాదులోని బసవతారకం ఇండో– అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. ఈ క్యాంపుకు హాజరయ్యేవారు ముందుగా 98856 30479, 93911 90522, 98482 83201,98492 93823 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సేవకుడు, టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని పాల్గొన్నారు.

# నిరుపేద బాలునికి నూతన వస్త్రాలు బహుకరణ



**వైరా టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** వైరా మార్కెట్ యార్డ్ ఎదురుగా డెరాలు వేసుకుని నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు వెంకటేష్ కు ఉగాది పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు బహుకరించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్య నగర్ నివాసి నరాల అన్నపూర్ణ కుమారుడు క్రీ.శే. నరాల మహేష్ రెడ్డి జ్ఞాపకార్థం నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, నరాల అన్నపూర్ణ పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేలు పరిహారం ఇవ్వాలి

## – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**బోనకల్, మార్చి 23 (మనం న్యూస్)** : అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు తమ్మినేని వీరభద్రం ఈ సందర్భంగా పలు సమస్యలపై గురువారం వినతి పత్రం అందజేశారు. అకాల వర్షాలు, వడగల్లు, పిడుగులు పడటం వలన పెద్ద ఎత్తున పంటల నష్టం వాటిల్లిందన్నారు. 5 లక్షల ఎకరాలలో రూ 1250 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా ప్రకటించిందన్నారు. కానీ వాస్తవం ఇందుకు రెట్టింపుగా ఉంటుందని తెలిపారు. ఈనెల 16 నుండి 20 వరకు కురిసిన అకాల వర్షాల వలన 25 జిల్లాలలో దాదాపు 7 లక్షల ఎకరాలలో పంటలు నష్టం వాటిని తెలిపారు. పసుపు, మిరప, జొన్న, నువ్వులు, పొద్దు తిరుగుడు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. పండ్ల తోటలలో పుచ్చ, కర్బూజా, మామిడి పంటల దెబ్బతిన్నాయన్నారు. గొర్రెలు, మేకలు, ఎద్దులు, పిడుగులు వలన చనిపోయాయన్నారు. పిడుగు పడి కొత్తగూడెం మండలంలో ధరమ్ సోత్ శంకర్ మరణించాడని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న, వరి, బొప్పాయి, మామిడి తోటల సుమారు 90,000 ఎకరాలలో పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలిపారు. పిడుగు పడి 1500 కోళ్ల మరణించాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో పిడుగు పడి మూడు గ్రామాలలో 13 దుక్కిటేట్లు మరణించాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. నష్టం మొత్తం గా రెండువేల కోట్లుగా ఉంటుందని తెలిపారు. కోతకు వచ్చిన పంటలు చేతికి రాకుండా పోయాయని తెలిపారు. వరి, మొక్కజొన్న , మిరప, పసుపు పంటలకు వేలకోట్లలో పెట్టుబడులు పెట్టి అన్నదాతలు నష్టపోయారన్నారు. రాష్ట్రంలోనే మొక్కజొన్న విస్తీర్ణంలో 30 శాతం నష్టం జరిగినప్పటికీ 43, 424 మందికి చెందిన 57,855 ఎకరాలు మాత్రమే నష్టం జరిగినట్లు అధికారులు ప్రకటించడం బాధాకరమన్నారు. వాస్తవ గణాంకాలు సేకరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఇదే సంవత్సరం వానాకాలంలో 12 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. అందులో ఏడు లక్షల ఎకరాలలో పత్తి పంట దెబ్బతిన్నదన్నారు. ఆరుగురు రైతుల మరణించారన్నారు. వరి, పత్తి దిగుబడులు సగానికి సగం తగ్గాయి అన్నారు. మంత్రులు పర్యటించి వచ్చారన్నారు. 15 ఫైనాన్స్ కమిషన్ కింద కేటాయించిన 629 కోట్లు కూడా విడుదల చేయలేదన్నారు. తెలంగాణలో వడగండ్ల వానలు పరిపాటిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విపత్తు సహాయం కింద 2023 మార్చి 14న రూ.1816 కోట్లు విడుదల చేసిందన్నారు. కానీ అందులో తెలంగాణకు రూపాయి సహాయం కూడా ఇవ్వలేదని తెలిపారు. 2022–23 సంవత్సరంలో వానాకాలం, యాసంగి కలిపి నాలుగు వేల కోట్లు రైతులకు నష్టం వాటిల్లిందని ఆ విన్నపత్రంలో కోరారు. ప్రధానంగా కౌలు రైతుల తీవ్రంగా నష్టపోయారని, నేరుగా పంటల సాగుచేసిన కౌలు రైతులకే పరిహారం చెల్లించాలని ఆ వినతి పత్రంలో ముఖ్యమంత్రిని కోరారు. కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రకృతి వైపరీతంగా పరిగణించి తక్షణ సహాయం క్రింద తెలంగాణ రాష్ట్రానికి రెండు వేల కోట్లు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని ఆ వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వం నష్టపోయిన పంటలన్నింటిని వెంటనే సమగ్రంగా సర్వే చేయించాలని, ఆహార పంటలకు ఎకరాకు 20,000 రూపాయలు వాణిజ్య పంటలకు ఎకరాకు 40,000 రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. నష్టపోయిన ఇండ్లు, పశువులకు కూడా పరిహారం చెల్లించాలని తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలిపారు

# ప్రతి పక్షాలను అంతం చేసే కుట్ర జరుగుతోంది

## – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

## – జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మౌన నిరసన



**ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో)** : దేశంలో ప్రతి పక్షాలను అంతం చేసే కుట్ర జరుగుతోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆరోపించారు. రాహుల్ గాంధీ కి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆయన స్పందిస్తూ బీజేపీ విధానాలపై విరుచుకు పడ్డారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆదేశానుసారం గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గాంధీ చిత్ర పటం ముందు రెండు గంటల పాటు మౌన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కి పెరిగిన ప్రజాదరణ తట్టుకోలేక బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కవ్వింపు చర్యలకు దిగుతుందని విమర్శించారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ ఇంటి పేరు ప్రస్తావనే తీసుకురాలేదని రాహుల్ గాంధీ పై పన్నిన కుట్రలో భాగంగానే ఆయనపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని కోర్టులో తాను చెప్పినప్పటికీ కోర్టు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం పై నిందలు వేస్తే గాంధీ ని అవమానించడమే అని అన్నారు. రాహుల్ గాంధీ పై నిందలు మోపి బీజేపీ ప్రభుత్వం గాడ్సే వారసులని మరోసారి నిరూపించుకున్నారని ఎద్దేవ చేశారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు సైతం లెక్కచేయని పార్టీ కాంగ్రెస్ అని ఇటువంటి బెదిరింపులకు మా అధినాయకత్వం భయపడదని ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం పాలేరు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..దేశంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతి పక్ష పార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం అధికార మధం పేరుతో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..భారత దేశ పౌరులకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారని అది ఇప్పుడు ప్రభుత్వాలకు పెద్ద నేరంగా కనిపిస్తుందని అసహనం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ లను దర్యాప్తు సంస్థలను వాడుకుంటూ ప్రశ్నించే వారిపై దాడులు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పై పెరుగుతున్న అభిమానాన్ని చూసి ఓర్వలేకనే సంబంధం లేని కేసుల్లో కాంగ్రెస్ అధినాయకత్వాన్ని ఇరుకిస్తుందని ఆరోపించారు. ఎన్ని కుత్రంత్రాలు పన్నినా రాహుల్ గాంధీ భయపడే నాయకుడు కాదని తెలిపారు. రాబోవు రోజుల్లో దేశంలో , రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విరితోపాటు రాష్ట్ర మైనారిటి నాయకులు బి యచ్ రబ్బాని,రాష్ట్ర యస్ టి నాయకులు బానోత్ రాజు,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్,పల్లెబోయిన భారతి చంద్రం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,తలారి చంద్రప్రకాష్,గింజల నర్సిరెడ్డి,భూక్యా బాలాజీ నాయక్, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర సేవాదళ్ అధ్యక్షులు ఖీఛీ గౌస్,ఎంపీటీసీ నల్లమోతు లక్షయ్య,మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు,నూకారపు వెంకటేశ్వర్లు,దిరిశాల వేంకటేశ్వర్లు, కొట్టేముక్కల నాగేశ్వరావు,ఇబ్రహీం,గడ్డం వెంకటయ్య, భోజడ్ల సత్యనారాయణ,గడ్డి కొప్పుల ఆనందరావు,బీరెడ్డి రమేష్,మద్ది వీరారెడ్డి, కాళంగి కనకరాజు,పూర్ణ,చింతల ఉపేందర్, వ ు హా వ ూ ద్ , వ ు జా హి ద్దీ న్ , ర ు క వ ు ద్దీ న్ , అ బ్దు ల్ అహద్,రంజాన్,పాషా,వాసిమ్,బచ్చలకూర నాగరాజు,యాదవల్లి నాగరాజు,పగికత్తుల సుదర్శన్ ,నారపోగు సుదర్శన్ ,పర్వత శ్రీనివాస్,రెంటాల ప్రసాద్,గోపి,తదితరనాయకులు పాల్గొన్నారు.

# భజన మందిర్ దేవాలయానికి పూర్వవైభవం తీసుకువస్తా

## – ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

## – సాయిబాబా గుడి నిర్మాణానికి శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి)** : కొత్తగూడెం మున్సిపాలిటీ భజన మందిర్ గుడిలో నూతన సాయిబాబా గుడి నిర్మాణానికి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గురువారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, కొత్తగూడెం భక్తుల కోరిక మేరకు భజన మందిర్ గుడి పూర్వవైభావానికి పూర్తిగా సహకరిస్తానని, ఎన్నో ఏళ్ల నాటి గుడి భజన మందిర్ గుడి అని ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఈవో చంద్రశేఖర్, కౌన్సిలర్లు రుక్మేందర్ బండారి, బాలిశెట్టి సత్యభామ, అంబుల వేణు, బిఆర్ఎస్ నాయకులు ఎంఎ రజాక్, బీమా శ్రీధర్, రావి రాంబాబు, యూసుఫ్, క్లాసిక్ దుర్గ, పూర్ణ, రజినీకాంత్, నరసింహ, ఖాళీ, తిరుపతి, రాజు, పల్లపోతు సాయి, శ్రీనివాస్, అరుణ్, గుడి పూజారులు ఓం ప్రకాష్, దినేష్, రమణాచార్యులు, మధు, మూర్తి, పవన్, సాయి సమాజ్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి

## – ఏసిడిపిఓ ధనమ్మ

**వైరా టౌన్, మార్చి 23 (మనం న్యూస్)** : గర్భిణీ స్త్రీలు పౌష్ఠికాహార లోపంతో రక్తహీనతకు గురవుతున్నారని, గ్రామ గ్రామాన పోషణ మాసంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏసిడిపిఓ కోరారు. గురువారం మండల పరిధిలోని రెబ్బవరం గురుకుల పాఠశాల సమావేశ మందిరం లో పోషణ మాసం పై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ మండల ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ,ఏఎన్ఎం,ఆశా కార్య కర్తలకు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అందరితో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం బాలికలకు చిరుధాన్యాలు పై అవగాహన,ఎగ్జిబీషన్,క్విజ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బీ జాన్సీ,అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల సందర్శించిన నాక్ కమిటీ బృందం



**భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్)** : భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం నాక్ కమిటీ బృందం సందర్శించింది. ఈ కమిటీలో చైర్మన్ ప్రొఫెసర్ శిరీష్ కులకర్ణి, మెంబర్, కోఆర్డినేటర్ డాక్టర్ ముమ్వ విజయలక్ష్మి, సభ్యులు డాక్టర్ బెండిక్ ఉన్నారు.కళాశాల పనితీరును ఈ కమిటి పరిశీలించింది. వివిధ రికార్డులను పరిశీలించింది. తరగతి గదులను పరిశీలించింది. అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భద్రాచలం ప్రభుత్వ పూర్వ విద్యార్థుల సంఘం కళాశాలను అభివృద్ధి చేయాలని కోరుతూ... ఈ సందర్భంగా విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి భద్రయ్య, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, పూర్వ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి : ఐటీయూసీ

**బోనకల్, మార్చి 23 (మనం న్యూస్)** : రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేసే విధానంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను, ఈసీ ఏఎన్ఎం లను భేషరతుగా రెగ్యులేషన్ చేయాలని కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు విన్నవించారు. బోనకల్ మండలానికి పంటలను పరిశీలించే పర్యటనలో భాగంగా వచ్చిన కెసిఆర్ ను రావినూతల హెలి ప్యాడ్ వద్ద కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న 450 మంది ఈసీ ఏఎన్ఎం లు, ఎన్ ఎహ్ ఎం లో పని చేస్తున్న 4000 మంది రెండో ఏఎన్ఎం లను ఎటువంటి షరతులు లేకుండా రెగ్యురేషన్ చేయాలని ఆయన కోరారు. ఈసీ ఏఎన్ఎం లు 2002 నుండి, రెండో ఏఎన్ఎం లు 2007 నుండి కాంట్రాక్టు పద్ధతినా పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి వో నెంబర్ 16 లో కూడా వీరిని చేర్చలేదని, వీలైనంత త్వరగా వీరందరినీ చేర్చి ఎటువంటి షరతులు లేకుండా రెగ్యురేషన్ చేయాలని ఆయన వినతి పత్రం అందించారు. ముఖ్యమంత్రిని కలిసిన బృందం లో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రవి శివరామ కృష్ణ, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ ఉన్నారు.

# ప్రతి రైతుకి ఎకరానికి రూ. 30 వేలు చెల్లించాలి

## – టీడీపీ మండలం కమిటీ డిమాండ్



**బోనకల్, మార్చి 23 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకి 10,000 నష్టపరిహారం చెల్లించడం కంటి తుడుపు చర్యగానే తప్ప రైతుని ఆదుకునేలా లేదని బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీలతో పోల్చుకుంటే నేడు సీఎం కేసీఆర్ ప్రకటించిన 228 కోట్ల నష్టపరిహారం చాలా తక్కువ అని, ఒక పారిశ్రామికవేత్తకు ఇచ్చే రాయితీ నేడు రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ ఇచ్చే విధంగా కేసీఆర్ ప్రకటన ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న రైతులకు కంటే 10 శాతం ఉన్న పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఎర్రతి వాచి పరుస్తుందని రైతులను ఆదుకునే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు మొక్కజొన్న రైతు పంట పండించటానికి 30 వేల నుండి 40 వేల రూపాయల పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉంటుందని, బోనకల్ మండలం లో చివరి భూములకు సాగర్ నీరందక, కొంతమంది రైతులు ఆయిల్ ఇంజన్లతో నీటిని సరఫరా చేయడం జరిగిందని, కరెంటు కోతలతో సాగర్ నీరందక ఇబ్బందులు పడుతున్న రైతుకు తుఫాన్ రూపంలో నష్టం వాటిల్లిందని అన్నారు.మొక్కజొన్న రైతు క్వింటాలు సుమారు 2000 రూపాయలకు అమ్ముతారని అదే రైతు తిరిగి విత్తనాల రూపంలో కేజీ విత్తనాలను 500 రూపాయలకు కొనవలసిన పరిస్థితి రాష్ట్రంలో ఉందని, రైతులు వాడే డీఏపీ లాంటి ఎరువులు 1500 నుండి 1800 వరకు కొనవలసిన పరిస్థితి ఉందని, ఇలా ఎకరానికి 40 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతుకి పదివేల రూపాయల నష్టపరిహారం ఏమాత్రం సరిపోదని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల వరకు నష్టపరిహారాన్ని పెంచాలని తెలుగుదేశం పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. మరియు రైతులకు ప్రకటించిన రైతు రుణమాఫీ ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ జిల్లా నాయకులు భాగం రమేష్ పార్లమెంటరీ రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ జిల్లా నాయకులు సాదినేని హనుమంతరావు మండల ఉపాధ్యక్షులు తుళ్లూరు కొండలరావు,మరీదు బరకయ్య,మైనేని రవికుమార్,పాపినేని వెంకటయ్య, బంధం అనిల్, బానోతు శివల నాయక్,చితిరాల వెంకటేశ్వర్లు,కొమ్మినేని సైదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుల పై మండిపడ్డ మండల కాంగ్రెస్ నాయకులు



**బోనకల్, మార్చి 23 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో రావినూతల, గార్లపాడు, రామాపురం, గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో బోనకల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అర్ధరాత్రి సమయంలో ముందస్తుగా అరెస్టు చేసి మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.బోనకల్ మండలానికి ప్రజా ప్రతినిధిగా ఉన్న జడ్పిటిసి మోదుగు సుధీర్, బాబు గోవిందపురం ఎల్ సర్పంచ్ ఉమ్మినేని బాబు లను మండలంలో పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకు వెళ్లకుండా అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బంధించడం ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు యొక్క గొంతునొక్కడమని వారు తీవ్రంగా ఖండించారు.అనంతరం మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు ప్రజా సమస్యలను సీఎంకు చెప్పుకునేందుకు వీలు లేకుండా..తమ గొంతు నొక్కడం హేయమైన చర్య అని రైతులకు కంటి తుడుపుగా పదివేల రూపాయలు ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఎకరాకు యాభై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్న రైతులకు పది వేల రూపాయలు చెల్లించడం వారికి ఏ మూలన సరిపోతాయని తీవ్రంగా మండిపడ్డారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి దెబ్బతిన్న పంటలకు ప్రతీ రైతుకు 20నుంచి 25 వేల రూపాయలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు బోనకల్ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు,కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు,బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మారీదు శ్రీను,చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల నాయకులు తిరుపతిరావు యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న హైదరాబాద్ నగర దిబ్బంధం : ఎమ్మార్పీఎస్



**నేలకొండపల్లి, మార్చి 23 (మనం న్యూస్)** : జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధ కల్పించాలని మాదిగల సంగ్రామ పాదయాత్ర పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఇక్కేపల్లి అశోక్ మాదిగ డిమాండ్ చేసినారు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు జరుగుతున్న పార్లమెంటు సమావేశం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ పాలేరు నియోజకవర్గ పాదయాత్ర నేలకొండపల్లి మండలంలోని అప్పల నరసింహపురం రావి గూడెం కొంగర మీదుగా చెరువు మాదారం చేరుకున్నది. అప్పల నరసింహ పురం గ్రామంలో జరిగిన మాదిగల సంగ్రామ పాదయాత్ర సభకు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు వెంపటి కిరణ్ మాదిగ అధ్యక్షతవహించగా గ్రామములో జరిగిన సమావేశాలలో ఎమ్మార్పీఎస్ పాదయాత్ర ఇన్చార్జి అశోక్ మాదిగ మాట్లాడుతూ బిజెపి 2014, 19 తన ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకొచ్చిన వంద రోజులాలోనే ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు ద్వారా చట్టబద్ధ కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి 9 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ వర్గీకరణ పై బిజెపి పార్టీ మౌనవహించడానికి నిరసనగా ఏప్రిల్ నాలుగో తారీఖున జరగనున్న హైదరాబాద్ దిగ్బంధాన్ని జయప్రదం చేయాలని డిమాండ్ చేసినారు. అందులో భాగంగానే ఈరోజు మాదిగల సంగ్రామ పాలేరునియోజకవర్గ పాదయాత్ర నేలకొండపల్లి మండలంలోని అప్ప నరసింహపురంలో మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి వంగురి ఆనందరావు జిల్లా కో కన్వీనర్ పగిడి కత్తుల ఈదయ్య లు ప్రారంభించగా మాదిగ సంగ్రామ పాదయాత్ర బృందంలో పాలేరు పాదయాత్ర కో ఇన్చార్జ్ తోళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్లమూడి హనుమంతరావు మాదిగ చెరుకుపల్లి రాజేష్ గుండేపంగు శ్రీకాంత్ పల్లెపంగు భరణి వడ్లమూడి శ్రీను పగిడి కత్తుల వినయ్ పగిడి కత్తుల జస్వంత్ చేరుకుపల్లి నరసింహారావు కలిసే చిట్టి కొలకపొంగు వీరబాబు మరియు మహాజన సోషలిస్టు పార్టీ నేలకొండపల్లి మండల ఇన్చార్జి పొట్ట పంజర బాలస్వామి కోఇచార్జి వడ్లమూడి వెంకటేశ్వర్లు మండల నాయకులు మాదాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

## – టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి, మార్చి 23 (మనం న్యూస్)** : ఉపాధ్యాయుల సమస్యలపై నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జోగ రాంబాబు ఉపాధ్యాయ సంఘాలకు పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వేతనాలను నిబంధనల ప్రకారం ఒకటవ తేదీన చెల్లించాల్సి ఉండగా ఒక్కో జిల్లాకు ఒక తేదీన 17 తేదీ వరకు చెల్లిస్తూ వస్తున్నారని, వేతనాలు ఆలస్యం వల్ల ఉపాధ్యాయులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వారికి ఉన్న బ్యాంకు లోన్లను పెనాల్టీలతో కట్టాల్సి వస్తుందని అన్నారు, ఈనెల 31 లోపు అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**నేలకొండపల్లి, మార్చి 23 (మనం న్యూస్)** : ఖమ్మం జిల్లాలో సిఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా ఆ పర్యటనను ఆటంకం కలిగిస్తారని ఈ తెల్లవారుజామున 3 గంటల సమయానికి పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు మరియు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు ని ముందస్తు హౌజ్ అరెస్ట్ చేసి నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనంతరం బచ్చలికూరి నాగరాజు మాట్లాడుతూ అరెస్టు చేసినంత మాత్రాన మా పోరాటాలు ఆగవు, ఖమ్మం జిల్లాలోకి రావాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల క్షమాపణ చెప్పి జిల్లాలోకి రావాలి, ఖమ్మం జిల్లాలో రైతులకు సంకెళ్ళు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీకి ఉంది, రాష్ట్రంలో రైతులకు ఇంత వరకు ఋణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు..

# కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేక



**సత్తుపల్లి టౌన్, మార్చి 23 (మనం న్యూస్)**: సెర్ప్ ఉద్యోగులకు పే సేల్ వర్తింపజేస్తూ జీవో విడుదల చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సత్తుపల్లిలోని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎదురు చేస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన ఉద్యోగుల బాధను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జీతాలను, సెర్ప్లో ఒక్కో క్యాడర్ ఉద్యోగికి ఏ స్థాయి ప్రభుత్వ ఉద్యోగితో సమానంగా వేతనం చెల్లించాలో ఉత్తర్వులు చారీ చేసి ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి తెస్తుందని, స్వరాష్ట్రంలో ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలను, ఆయా వర్గాల డిమాండ్లను పరిష్కరిస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.

# నాగరాణి కుటుంబానికి పొంగులేటి పరామర్శ

## – అండగా ఉంటానని హామీ



**ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో)** : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన నాగరాణి కుటుంబ సభ్యులను వేణుగోపాల్ నగర్ లోని వారి ఇంటి వద్ద పరామర్శించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థికసాయాన్ని అందజేసి భవిష్యత్తులోను నాగరాణి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట దుంపల రవికుమార్, దుర్గాభాయ్, ఉమ్మినేని కృష్ణ, చైతు కొడాలి గోవిందరావు, మందడపు నాగేశ్వరరావు, అజ్మీరా అశోక్ నాయక్, జగన్, బందెల గోపి, వైకుంఠపు రంజిత్, తమ్మినేని కోటి, గొనగంటి బద్రిభాయ్, ఓర్సు రవి తదితరులు ఉన్నారు.

# సింగరేణి ప్రభావిత భూములలో నివాసాలు ఏర్పరచుకున్న నిర్మాణాలకు జీఓ '76' ద్వారా లబ్ధి..

## – ఎమ్మెల్యే హరిప్రియ కృషితో సాధ్యం

## – టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి



**ఇల్లందు, మార్చి 23 (మనం న్యూస్) :** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు నూతనంగా ఏర్పాటైన టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఏజీవో నెంబర్ 76 ద్వారా సింగరేణి ప్రభావిత భూములలో ఆవాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్న కుటుంబాలకు క్రమబద్ధీకరణ ద్వారా పూర్తి హక్కులు కల్పించాలంటూ అసెంబ్లీ సాక్షిగా ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు అభివృద్ధి ప్రదాత బానోత్ హరిప్రియ నాయక్ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. దృష్టికి పురపాలక శాఖ మంత్రి కే.టీ.ఆర్. దృష్టికి తీసుకువెళ్లిన ఫలితమే నేడు జీవో .76. ద్వారా సింగరేణి భూములలో నిర్మాణాలను క్రమబద్ధీకరించి వారి భూములకు పూర్తి హక్కులు కల్పించడంలో ఎమ్మెల్యే కృషి ఎనలేనిదని బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న అనేక సమస్యలను ఎప్పటికప్పుడు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా కృషి చేసిన శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ సింగరేణి ప్రభావిత భూములలో భవనాలను వ్యాపారాలు నిర్వహించుకునే వారికి పూర్తి హక్కులు కల్పించాలంటూ కేవలం గతంలో 2014లోపు ఇంటి పన్ను కడుతున్న వారికి క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వగా అలా కాకుండా క్రమబద్ధీకరణకు 2020 సంవత్సరంలోపు ఇంటి నిర్మాణం చేపట్టి ఇంటి పన్ను కడుతున్న వారందరికీ వారి ఇంటిని క్రమబద్ధీకరించుకోవడంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కృషి ఎనలేని ఎప్పటికప్పుడు సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి వెళ్లి సమస్య పరిష్కార దిశగా కృషి చేసినందుకు గాను ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు...అనంతరం బిఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవో నెంబర్ 76 మార్గదర్శకాలను త్వరలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్. వైస్ చైర్మన్. మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు. ప్రజలకుతెలియజేస్తారని.ఈసదవకాశాన్నివినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ఇంచార్జ్ సుధీర్.తోత్ల( బబ్లూ)ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు పెండ్యాల హరికృష్ణ, టౌన్ కమిటీ ఎండి. యాకూబ్, పర్రె శ్రీనివాస్, రాచపల్లి శ్రీనివాస్, సనా రాజేష్ , మేకలు శ్యామ్ , ఆదూరి రవి, పాల్గొన్నారు.

# రైతుబాంధవుడు సీఎం కేసీఆర్

## – రైతులకు పంట నష్ట పరిహారం ప్రకటన పై హర్షం తెలిపిన బీ ఆర్ ఎస్ శ్రేణులు...

## – కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం...



**కొణిజర్ల, మార్చి 23 (మనం న్యూస్):** వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశాలతో అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ఇరవై రెండు వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిన రైతులకు సీఎం కెసిఆర్ ఎకరాకు పదివేల రూపాయలు పంట నష్టం ఇవ్వాలనే నిర్ణయం పట్ల అదేవిధంగా కౌలు రైతులను కూడా ఆదుకుంటామని ఇచ్చిన హామీకి హర్షం వ్యక్తం చేస్తూ కొనిజర్ల మండల రైతుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలతో కొనిజర్ల మండల వ్యాప్తంగా ఉన్న 23 గ్రామపంచాయతీల సర్పంచులు అందరూ కలిసి మండల కేంద్రంలో గురువారం కేసీఆర్ కి పాలాభిషేకం చేసినారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ అంటేనే రైతులపార్టీ అని సీఎం కెసిఆర్ రైతులకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రతీ వక్కరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల పార్టీ కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా టిఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాస్ రావు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు మాధవరావు, మండల కో ఆప్షన్ నెంబర్ మౌలానా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చల్లా మోహన్ రావు, దొడ్డపినేని రామారావు, దొండపాటి నరసింహారావు, మండల ఎస్టీ సెల్ కార్యదర్శి నరసింహ నాయక్, ఇతర గ్రామపంచాయతీల సర్పంచ్ లు,నాయకులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వారసత్వంలో పోరాడుదాం : పివైఎల్



**తిరుమలాయపాలెం, మార్చి 23 (మనం న్యూస్) :** భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 92 వ వర్ధంతి సందర్భంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేశ్ పాల్గొని మాట్లాడాతు..కామ్రేడ్ భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఈ దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు, మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపు నిచ్చారు. ఇటీవల టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వెనకాల అధికార పార్టీకి చెందిన పెద్దలు ఉన్నారన్నారు. దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ బాధ్యత వహించాలని వెంటనే సంబంధిత బాధ్యులను ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ తగిన న్యాయం చేయాలని, లేనియెడల ఉద్యమాలు తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పాలేరు డివిజన్ నాయకులు రామకృష్ణ, వంగూరి రవి, వీరస్వామి, వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భక్తాంజనేయ స్వామి వారి విగ్రహం పున:ప్రతిష్ట



**మధిర, మార్చి 23 (మనం న్యూస్) :** మండల పరిధిలోని సిరిపురం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సర్వ శ్రేయోనిధి ద్వారా నిర్మాణం పూర్తి అయిన శ్రీ భక్తాంజనేయ స్వామివారి దేవాలయం లో స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవానికి పాంచాహ్నిక దీక్షతో ది.30 ఏప్రిల్ 2023 ఆదివారం నుండి ది.4 మే 2023 గురువారం వరకూ జరుపుటకు ముహూర్తం నిర్ణయించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ మరియు నిర్వహణ కమిటీ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం



**తిరుమలాయపాలెం, మార్చి 23 (మనం న్యూస్) :** పోషణ పోషణ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా వారం నాడు గోలు తండా అంగన్వాడి పాఠశాలలో ఈ కార్యక్రమం పై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ప్రతి సంవత్సరం మార్చే నెలలో పోషణ పక్షం ప్రోగ్రామ్ నిర్వహిస్తాము. ఈ సంవత్సరం మార్చి 20 నుండి ఏప్రిల్ మూడో తేదీ వరకు ఈ పోషణ పక్షం కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సంవత్సరం మిల్లెట్లు (చిరుధాన్యాలపై) ప్రత్యేక దృష్టి సారించాలి గ్రామ స్థాయిలో పాఠశాలల్లో మిల్లెట్లు నాటి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలి. దీనిలో భాగంగా గురువారం నాడు గోల్ తండా అంగన్వాడీ పాఠశాలలో ఈ కార్యక్రమం పై అవగాహన ప్రోగ్రామ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ కే ఉదయశ్రీ, సూపర్వైజర్ ప్రసూన, యుపిఎస్ హెచ్ఎం సుచరిత్ర, అంగన్వాడీ టీచర్లు, మలుసూరమ్మ, ఇర్రి పద్మ, రమ, నాగమణి, ఆశ కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయం యువతకు ఆదర్శం



**తిరుమలాయపాలెం, మార్చి 23 (మనం న్యూస్) :** దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసి ఉరికంబని ఎక్కిన భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం కావాలి వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్మించడం జరిగింది ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఈ దేశం కోసం చిరుప్రాయంలోనే ఉరికంబాన్ని ఎక్కి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు. బీజేపీ మతతత్వ విధానాలను యువత ఖండిస్తూ ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు యొక్క కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్ వల్లపు కోటయ్య భూక్య వెంకన్న మచ్చర్ల రాజశేఖర్ గోపోజు రవి తుళ్లూరు నాగేశ్వరరావు నాగాటి సురేష్ కె నాగేశ్వరరావు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తూ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష...



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 23 (మనం న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, పీసీసీ సీఎల్పీ, డిసిసి ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనవా గాంధీ ఆధ్వర్యంలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ మండల కేంద్రంలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద 3 గంటల నుండి 5 గంటల వరకు మౌన దీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుట్ర పూర్వకంగానే ఏఐసీసీ నేత రాహుల్ గాంధీని పరువు నష్టం కేసులోఇరికించారని, అయినా కోర్టు తీర్పును గౌరవిస్తామని, 2024 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొస్తామని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని అవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు చల్లా పుల్లయ్య, ఎల్ హెచ్ పియస్ మండల అధ్యక్షుడు లకావత్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇనపనూరి జమలయ్య, దోసపాడు రాంబాబు, ధారావత్ మల్లేష్, గోళ్ళ ముత్తయ్య, లకావత్ వెంకటేశ్వర్లు, మారేడు రాము, కాలోజీ నరసింహం, వీరబోయిన వెంకటేశ్వర్లు,కాలోజీ రాంబాబు, చల్ల రమేష్, తాత నాగేశ్వరరావు, బాబు,పింగళి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ : బిజెపి



**తొర్రూరు, మార్చి 23 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసిఆర్ పెదవంగర మండలం లో పర్యటిస్తున్న సందర్భంగా ఈరోజు తొర్రూర్ లో బిజెపి నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసి నర్సింహులపేట పోలీసు స్టేషన్ లో నిర్బంధించడం జరిగింది.అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకంతక పాలనకు చరమగీతం తప్పదు అని తెలిపారు.కేసిఆర్ నియంతృత్వ పాలన లో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది అని తెలిపారు.ప్రశ్నించే గొంతుకలను అణిచి వేస్తూ ప్రజల సమస్యల్ని వినిపించే అవకాశం లేకుండా నిరంకుశ పాలన కొనసాగుతోంది అని తెలిపారు.అకాల వర్షం వల్ల రైతులు తమ పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని ప్రతిపక్షాలు ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పడితే కేసీఆర్ పోలీసులను అడ్డు పెట్టుకొని అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గు చేటని అన్నారు.ప్రజల హక్కు లకు భంగం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది అని అంబేద్కర్ గారి రాజ్యాంగ విరుద్ధం గా రాష్ట్రంలో కేసిఆర్ పాలన కొనసాగుతోంది అని,పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేలు ఏపాటికీ సరిపోవని దాన్ని ఎకరాకు 25వేలు,మిర్చీ రైతులకు ఎకరాకు 50వేల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో హైదరాబాద్లో వరదలు వచ్చినప్పుడు కూడా పది వేలు ఇస్తామని చెప్పి ఇంత వరకూ ఇవ్వలేదని,ఇప్పటికైనా రైతుల సంక్షేమం దృష్ట్యా కేసీఆర్ వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కస్తూరి పులేందర్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు తళారి సోమయ్య,పెదవంగర మండలం అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్,బొమ్మనబోయిన రాజు పాల్గొన్నారు.

# గిరిజనేతరుల కుట్రలను తిప్పి కొడుదాం : తుడుందెబ్బ



**కొత్తగూడ, మార్చి 23 (మనం న్యూస్) :** ఆదివాసీల ప్రాంతం లోకి చట్ట విరుద్ధంగా అక్రమంగా చొర బడి వలస వాద గిర్జనేతరులు ఆదివాసీల మనోభావాలను దెబ్బతీస్తూ మనుగడ కె ప్రమాదం తెచ్చే కుట్రలు పన్నుతూ తమ గొంతెమ్మ కోరికలను తీర్చుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు కొనసాస్తున్న దగులుబాజీ వలస వాద గిర్జనేతరులు బూర్జవ రాజకీయ పార్టీల అండదండలతో ఆదివాసీల ప్రాంతం ను ఖబ్జా చేసే విధంగా ఏజెన్సీ ప్రాంతం లో ఉండబడిన కొత్తగూడ తో పాటు పోగుళ్లపల్లి, ఓటాయి, ఇంచాగూడెం, కోనాపురం ఎదుల్లపల్లి, గుండం తిమ్మాపురం, వేలుబెల్లి,పెగడపల్లి,గంగారం మండలం లోని కోమాట్లగూడెం ను షెడ్యూల్ ఏరియా నుండి మినహాయించి గిర్జనేతరుల కు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ములుగు జిల్లా మంగపేట మండలం లోని వల్సవాద గర్జనేతరులు కోర్టులో దాఖ లు చేసిన విధంగా పన్నాగం పన్నెందుకు పావులు కదుపుతున్నారని వారి కుట్రలను ఆదివాసీలు ముక్తకంఠం తో తిప్పి కొట్టెందుకు సిద్ధం కావాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపునిస్తుంది గురువారం రోజున ఆలూరి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా హక్కులకు విఘాతం కల్గిస్తున్న వలసవాధ దోపిడీ గిర్జనేతర రాజకీయ నాయకుల ఓటు హక్కును తక్షణమే రద్దు చేసి వారిని ఆదివాసీల ప్రాంతం నుండి మైదాన ప్రాంతం కు తర్లించి ఆదివాసీల హక్కులను పరి రక్షించాలని ఆదివాసుల మనోభావాలను కించ పర్చే వలసవాదులను ఆదివాసీలు వదిలి పెట్టేది లేదని ఆదివాసీల మనుగడ కోసం దశల వారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆదివాసీల పైన కొనసాగుతున్న కుట్రలను పసి గట్టి ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ మేధావులు సంఘటితం కావాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డియర్ సిద్దబోయిన లక్ష్మి నారాయణ,వజ్జ రవి, చిన్న రవి, ముయబోయిన ప్రభాకర్,గట్టి సారంగపాని, తదితరులు పాల్గొన్నారు.

# నోరులేని గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## –మతమార్పిడులను అరికట్టాలి

## –శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పత్తి లక్ష్మణ్



**తొర్రూరు, మార్చి 23 (మనం న్యూస్) :** నోరులేని గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ పిలుపునిచ్చారు.బుధవారం తోర్రూర్ మున్సిపాలిటీ గోశాలలో శ్రీ శోభకృత్ నామ నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా గురువారం గోవులను పూజించి పండ్లు,కూరగాయలు,థౌడులను తోర్రూర్ శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ కమిటీ ఆధ్వర్యంలోగోశాలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎక్కడ పశువులు పూజింపబడుతాయో ఆ ప్రాంతం పాడిపంటలతో సుభిక్షంగా ఉంటుందన్నారు.హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.దేశంలో హిందూ సాంస్కృతిని కాపాడేందుకు ముందుగా మతమార్పిడులను అరికట్టాలని పేర్కొన్నారు.హిందు సాంస్కృతి గొప్పదనాన్ని వివరిస్తూ, ప్రజలను చైతన్య వంతులను చేస్తే మతమార్పిడులు అరికట్టే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ రాష్ట్ర కార్యదర్శి తూర్పాటి కోటేష్ ,రాష్ట్ర సహా కోశాధికారి పేర్ల వీరస్వామి,తోర్రూర్ మండల అధ్యక్షుడు తూర్పాటి సతీష్, సిరిగిరి శ్రీనివాస్, పస్తం లక్ష్మణ్,,పేర్ల కుమార్,తూర్పాటి శ్రీనివాస్,తూర్పాటి జీవన్రాందాస్,తూర్పాటి జీవన్,తూర్పాటి సుబ్రమణ్యం, తోట శ్రీనివాస్,తూర్పాటి రమేష్,పస్తం జంప తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## ప్రశ్నించే గొంతుకల అరెస్ట్ చేయడం హేయం

### – బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బాసాని నగేష్



**డోర్నకల్, మార్చి 23 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా లోని డోర్నకల్ మండలం నియోజకవర్గ పరిధిలోని బిజెపి కార్యకర్తలను మరియు జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీస్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బసాని నగేష్.ఈ సందర్భంగా బసాని నగేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించడం చేతగాని దద్దమ్మలు ప్రశ్నించే గొంతుకులను ఇలా పోలీసుల చేత దౌర్జన్యంగా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నిస్తూ, పంట పొలాలకు నష్టపరిహారం ప్రకటించడానికి వచ్చే ముఖ్యమంత్రి కేసీఆర్ కు అంత భయం ఎందుకు, బిజెపి పార్టీ కార్యకర్తలను మరియ బిజెపి పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం దేనికి,పోలీస్ స్టేషన్లకు తరలించడం దేనికి, లిక్కర్ స్కాములు, పేపర్ లీకులు పై స్పందించని ఈ ప్రభుత్వం ఇలా ప్రశ్నించే గొంతుకులను అరెస్ట్ చేసి తప్పును కప్పి పుచ్చుకోవడం సరి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన బిజెపి పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ గణేష్ ,రాయల రాంబాబు వెన్నారం గ్రామ అధ్యక్షులు బిజెపి

## ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితోనే రోడ్ల అభివృద్ధి

### – సర్పంచ్ జినక మణి ఇద్దయ్య



**మరిపెడ, మార్చి 23 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సీనియర్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ కృషి ద్వారానే రోడ్ల అభివృద్ధి జరుగుతున్నాయని అబ్బాయి పాలెం గ్రామ సర్పంచ్ జీనక మణి ఇద్దయ్య అన్నారు. గురువారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి నిధుల నుండి సుమారు 20 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్ల పనులను స్థానిక వార్డు మెంబర్లతో కలిసిఆమె ప్రారంభించారు. మహబూబాబాద్ టు మరిపెడ 365 జాతీయ రహదారి రోడ్డు నుండి మోహన్ రావు మిల్లు వరకు 500 మీటర్లు సిసి రోడ్ పనులు ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంజూరు అయినట్లు ఆమె తెలిపారు.మిల్లు నుండి హెల్త్ సబ్ సెంటర్ వరకు రోడ్డు బాగాలేదని మరో 20 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆమె ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ రోడ్డు రాకతో హెల్త్ సబ్ సెంటర్ వరకు, అట్లాగే ముత్యాలమ్మ గుడి, రోడ్డు పనులు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బానోతు బుజ్జి బద్దు నాయక్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ బోడ రమేష్, పంచాయతీ రాజ్ ఏ ఇ శ్రీనివాస్ నాయక్ ,రైస్ మిల్లు వ్యాపారి మోహన్ రావు, ఫీల్ అసిస్టెంట్ రాయల రవి, స్థానిక వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సన్ మీడియా యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించిన ఎంపీ కవిత



**మహబూబాబాద్ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ మీడియా యూట్యూబ్ ఛానెల్ ను భారస జిల్లా అధ్యక్షురాలు మహబూబా బాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి సన్ మీడియా టీం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోభారస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్ జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా షఫీ, సన్ మీడియా సీఈఓ సంస్థ నరేష్ ,భారత్ యాదవ్ మహేష్ రాజేష్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బద్రునాయక్



**డోర్నకల్, మార్చి 23 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఎంతో ప్రతిష్టాత్మకంగా తండాలను గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దిన మొదలు ప్రతి తండాలను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి గ్రామ పంచాయతీలలో రోడ్లపై దృష్టి సారించింది నియోజకవర్గ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్డి నాయక్ సహకారంతో డోర్నకల్ మండలంలోని రాము తండా గ్రామ పంచాయతీకి ఎన్ఆర్ఈజీఎస్ నుండి పదిలక్షల రూపాయల నిధులు కేటాయించగా కేటాయించిన నిధుల నుండి గ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్ సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా బద్రు నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తమపై నమ్మకంతో తండాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో నిధులు కేటాయించినందుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నిధుల్లో పది లక్షలకు గాను హరిచంద్రు తండాలో ఐదు లక్షల రూపాయలు రాము తండాలో 5 లక్షల రూపాయలు మొత్తం 270 మీటర్ల సిసి రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తండాలను అభివృద్ధి చేస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు నునావత్ శ్రీనివాస్ నాయక్ ,నునావత్ రాంబాబు (కరోబరి) ,భూక్య ఉపేందర్ ,బట్టు గోపాల్, గ్రామ సిబ్బంది భూక్య బిఖ్య , భూక్య వశ్య ,భూక్య వినీత్, భూక్య వీరన్న భూక్య హరిదాస్ భూక్య సుధాకర్ భూక్య సుధీర్ ,భూక్య వెంకన్న ,భూక్య సుమన్, భూక్య చంటి బోడా బన్నీ తదితరులు పాల్గొన్నారు

# దేవాన్షును ఆశీర్వదించిన అతిరథ మహారథులు



**మరిపెడ, మార్చి 23 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్ మునిసిపల్ చైర్పర్సన్ గుగులోత్ సింధూర దంపతుల కుమారుడి బారసాల మహోత్సవరం గురువారం మండల కేంద్రలోని ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి గార్డెన్స్ లో అంగరంగ వైభంగా జరిగింది. ఈ వేడుకకు ఎంపీ మాలోత్ కవిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు, యువనేత రవిచంద్ర హాజరై గుగులోత్ దేవాన్షును ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, ముత్యం వెంకన్న, జిల్లా కో ఆప్షన్ యాకుబ్ పాషా, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్, అంబటి వెంకట్ రెడ్డి, హరి, నారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కాలునాయక్, మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, నారెడ్డి చందు, వార్డు కౌన్సిలర్లు బయ్య భిక్షం, ఎడెల్లి పరశురాములు, శ్రీను, కో ఆప్షన్లు మక్సూద్, నాయకులు పానుగోతు వెంకన్న, భాస్కర్, క్రిష్ణ, మహిపాల్ రెడ్డి, మాచర్ల భద్రయ్య, రేఖ వెంకటేశ్వర్లు, లక్పతి, మునేష్, తదితరలున్నారు.

# రైతు రాజ్యమా, రాచరికపు రాజ్యమా?

**– రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహస్యం**

**– ఒక సర్పంచ్ ను హౌస్ అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగునా?**

**– మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, సర్పంచ్ ఎన్ ప్రవీణ్ రావు**



**పెద్దవంగర, మార్చి 23 (మనం న్యూస్) :** రైతు రాజ్యమా, రాచరికపురాజ్యమా, అని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ప్రశ్నించారు, గురువారం రోజున మండలంలోని రెడ్డి కుంట తండాలో ఇటీవల కురిసిన భారీ వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి సీఎం చంద్రశేఖర రావు పర్యటన సందర్భంగా వడ్డే కొత్తపల్లి సర్పంచ్ మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నేమరుగోమ్ముల ప్రవీణ్ రావును పెద్దవంగర పోలీస్ సిబ్బంది హౌస్ అరెస్టు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపరిహారంగా 25వేల రూపాయలు ఎకరాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఒక ప్రథమ పౌరుడిని చేయడం ప్రజాస్వామ్య పాలనకు విరుద్ధమని, ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నటువంటి ప్రభుత్వానికి సిగ్గుచేటని, రైతుల గురించి మాట్లాడే హక్కు లేదా అని ప్రజలందరూ ప్రజాస్వామ్య దేశంలోనే ఉన్నామని ప్రభుత్వాన్ని ప్రజాపాలన రాజరికపు పాలనా అని ఎద్దేవా చేశారు, అరెస్ట్ అయిన వారిలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రమేష్ తదితరులు ఉన్నారు.

# విప్లవ దృవతార భగత్ సింగ్



**మరిపెడ, మార్చి 23 (మనం న్యూస్):** భగత్ సింగ్ విప్లవ దృవతార అని, స్వతంత్ర పోరాటంలో ఆయన పాత్ర మరువలేనిది, ఎనలేనిదని సామాజిక కార్యకర్త పోలేపాక వెంకన్న అన్నారు. గురువారం భగత్ సింగ్ 92 వర్ధంతిని మరిపెడ బంగ్లా లోని గ్లోబల్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడుతూ నేటి యువతరం భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని మతోన్మాద సామ్రాజ్యానికి వ్యతిరేకంగా విద్యార్థిని విద్యార్థులు సమరసిల పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్వాతంత్ర పోరాటంలో తనదైన పాత్రను పోషించారని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప మహనీయుడన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉపాధి అవకాశాల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. ఇంకిలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన ఆశయాలను ఆయన ఆదర్శాలను యువతరం పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, నరేష్ విద్యార్థి విద్యార్థులు నగేష్ వీరన్న అఖిల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# గార్లలో నాయకుల ముందస్తు అరెస్ట్...

**గార్ల, మార్చి 23 (మనం న్యూస్) :** ఉమ్మడి ఖమ్మం ,వరంగల్ జిల్లాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అకాల వడగండ్ల వానల ద్వారా నష్టపోయిన రైతుల పంటలను పరిశీలనకు వస్తున్న సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గార్లలో బిజెపి, కాంగ్రెస్, సిపిఐ,సిపిఎం, న్యూడెమోక్రసీ నాయకులతోపాటు పలు విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి బయ్యారం పోలీస్ స్టేషనుకు తరలించినట్లు గార్ల ఎస్ ఐ బానోత్ వెంకన్న బుధవారం ఒ ప్రకటన ద్వారా తెలియజేశారు.అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు విమల్ కుమార్ జైన్, యశ్వంత్ ఠాగూర్, నాగరాజు,మహేష్, సిపిఐ నాయకులు జంపాల వెంకన్న, సిపిఎం నాయకులు గోవింద్, విద్యార్థి సంఘాల నాయకులు మాగం లోకేష్, మహేష్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

**గార్ల, మార్చి 23 (మనం న్యూస్) :** గార్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గార్ల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న 38 మంది విద్యార్థినిలకు వార్షిక పరీక్షల నిమిత్తం గార్ల మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు తునిగర్ విజయ్ గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ గార్ల లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా పరీక్ష సామాగ్రి అయిన ఫ్యాడ్లు, పెన్నులు,పెన్సిల్లు,రబ్బర్లను ఉచితంగా అందజేశారు. అనంతరం బాలికలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఉఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పకుమారి, ఉపాద్యాయులు సురేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చింత చేసిన గలాటా

**– అన్నదమ్ముల మధ్య ఘర్షణ...**



**మహబూబాబాద్ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ జరిగింది. తమ్ముడిపై అన్న..రమేష్ . కత్తితో దాడి చేశాడు. తమ్ముడు నరేష్ కి గాయాలయ్యాయి. ఈ సంఘటన స్థలానికి చేరుకున్న కేసుమద్రం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి ఇళ్ళ మధ్య వున్న చింత చెట్టు చింత పండు కోసం గొడవ జరిగినట్లు స్థానికులు వెల్లడించారు.మహబూబాబాద్ ఏరియా హస్పటల్ కి తరలించారు. అక్కడినుంచి వరంగల్ ఎంజీఎం కు తరలించారు.

# మాజీ సర్పంచ్ నాగరాజును పరామర్శించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి



**మహబూబాబాద్ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** నెల్లికుదురు మండలం మునిగలవీడు మాజీ సర్పంచ్ నాగరాజును ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాగరాజును పరామర్శించిన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# గీత కార్మికుడికి గాయాలు



**మహబూబాబాద్ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) :** మాహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నందమూరి నగర్ కు చెందిన గీత కార్మికుడు చిర్ర వెంకన్న(40) గీతవృత్తిలో భాగంగా గురువారం త్రాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారి త్రాటిచెట్టు సగం నుండి జారి పడగా తీవ్రగాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు అతనిని ఏరియా ఆస్పత్రికి తరలించారు.కులవృత్తే ప్రత్యక్ష దైవంగా చాలీచాలని రాబడితో కుటుంబ పోషణ చేస్తున్న కడుబీద కుటుంబానికి చెందిన గీతకార్మికుడు చిర్ర వెంకన్న కు ప్రభుత్వం తరపున సహాయసహకారాలు అందించాలని తోటి గీత కార్మికులు కోరుతున్నారు.

